


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, గురువారం 27-01-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 109 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## ఘనంగా గణతంత్ర సంబరాలు

### అమరవీరులకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మోదీ నివాళులు..





దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో 73వ గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. దేశ ప్రథమ పౌరుడు, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ వందనం చేసి ఈ వేడుకలను ప్రారంభించారు. అనంతరం విశిష్ట సేవలందించిన వారికి రాష్ట్రపతి పురస్కారాలు ప్రదానం చేశారు. 2020 ఆగస్టులో ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చిన జమ్మూకశ్మీర్ పోలీసు ఏఎస్ఐ బాబురామ్‌కు అశోక్ చక్ర పురస్కారం వరించింది. ఈ అవార్డును మరణానంతరం ప్రకటించగా.. బాబురామ్ కుటుంబసభ్యులు నేడు రాష్ట్రపతి చేతులమీదుగా పురస్కారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం తర్వాత రాజ్‌పథ్‌లో గణతంత్ర పరేడ్ ప్రారంభమైంది. దేశ సైనిక సామర్థ్యాన్ని

తరువాయి 2లో..

## ఉగాది నుంచి 26 కొత్త జిల్లాల్లో పరిపాలన


### విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యం

### జనవరి 21 నాటికి 100 శాతం మొదటి డోస్ వ్యాక్సిన్

### గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్








విజయవాడ: విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. కోవిడ్ నేపథ్యంలో విజటర్స్‌కు అనుమతి నిరాకరించారు. అనంతరం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రసంగించారు. 'నవరత్నాల ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికి అందుతున్నాయి. డీబీటి ద్వారా ఇప్పటి వరకు 1,67,798 కోట్లు ప్రభుత్వం పంపిణీ చేసినట్లు గవర్నర్ పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు క్షేత్ర

తరువాయి 2లో..

## కరోనాతో జాగ్రత్త.. మహమ్మారిపై పోరాటం ఆపొద్దు

### రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్




దిల్లీ: భారత ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడిన మహనీయులను స్మరించుకోవాల్సిన తరుణమిదేనని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. దేశ ప్రజలకు 73వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. బుధవారం రిపబ్లిక్‌డే వేడుకల సందర్భంగా ఈరోజు ఆయన జాతినుద్దేశించి ప్రసంగించారు. కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొవిడ్ వంటి అదృశ్య శక్తితో పోరాటం కొనసాగించాలనీ.. ఈ మహమ్మారి కట్టడికి మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు. కొవిడ్‌పై పోరులో దేశం అసాధారణ ప్రతిభ ప్రదర్శిస్తోందన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ఇతర దేశాలకు సైతం భారత్ సాయం చేసిందని పేర్కొన్నారు. కరోనాకు రెండు టీకాలు రూపొందించడం గర్వకారణమన్నారు. మన దేశంలో తయారైన టీకాలను ఇతర దేశాలకూ అందించిన విషయాన్ని ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రస్తావించారు. మాస్క్ ధరించడం, భౌతికదూరం పాటించడం ద్వారా కొవిడ్ వ్యాప్తిని నిరోధించాలన్నారు. కరోనా సమయంలోనూ దేశ ప్రజలు పోరాట స్ఫూర్తి చాటారన్నారు. వైద్య రంగ నిపుణులు, సిబ్బంది ప్రశంసనీయ సేవలందించారన్నారు.

ప్రజాస్వామ్యం, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం భారత గణతంత్రానికి పునాదులుగా నిలుస్తాయని రాష్ట్రపతి అన్నారు. కరోనా వైరస్‌పై నిరుపమాన దృఢ సంకల్పాన్ని చాటామని చెప్పేందుకు తాను గర్వపడుతున్నానన్నారు. కరోనా పట్ల ఇంకా అప్రమత్తంగా ఉండాలనీ.. మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. తమ ప్రాణాలకు అపాయమని తెలిసినా వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది ఈ సవాల్‌ని ఎదుర్కొనేందుకు పని గంటలతో నిమిత్తం లేకుండా కష్టసమయంలో సేవలందించారని కొనియాడారు. కరోనా ప్రభావం నుంచి దేశ ఆర్థిక వ్యవస్థ క్రమంగా కోలుకుంటోందని..

తరువాయి 2లో..

## విరాట్‌కు వీడ్కోలు పలికిన రాష్ట్రపతి, ప్రధాని..



దిల్లీ: గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని మోదీ 'విరాట్'కు వీడ్కోలు పలికారు. ఇంతకీ ఈ విరాట్ ఎవరంటే.. ప్రెసిడెంట్ బాడీగార్డ్స్ దళంలో సేవలందించిన ఒక అశ్వం. ఇది ఇప్పటికి 13 సార్లు గణతంత్ర దినోత్సవ పరేడ్‌లలో పాల్గొంది. వయసు మీద పడటంతో ఇప్పుడు దీని సేవలకు ముగింపు పలికారు.

ఈ పరేడ్ అనంతరం రాష్ట్రపతి, ప్రధాని, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దాని చెంతకు వెళ్లారు. ఆత్మీయంగా తట్టి, వీడ్కోలు పలికారు. ఇదిలా ఉండగా దీని సేవలకు గుర్తుగా.. జనవరి 15న ఆర్మీ డే

తరువాయి 2లో..

## ఏపీలో గెజిట్ ప్రకారం కొత్తగా ఏర్పాటైన జిల్లాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో 13 జిల్లాల స్థానంలో 26 జిల్లాలను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రాథమిక నోటిఫికేషన్‌పై సలహాలు, సూచనలు, అభ్యంతరాలు 30 రోజుల్లో తెలియజేయాలని కోరింది. ఇవాళ విడుదల చేసిన గెజిట్ ప్రకారం.. ఏపీలో జిల్లాలివే..

శ్రీకాకుళం, మన్యం(పార్వతీపురం), విజయనగరం, అల్లూరి సీతారామరాజు(పాడేరు), విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ(అమలాపురం), తూ.గో(రాజమహేంద్రవరం), ప.గో(భీమవరం), ఏలూరు, కృష్ణా(మచిలీపట్నం), ఎన్టీఆర్(విజయవాడ), గుంటూరు, పల్నాడు (నరసరావుపేట), బాపట్ల, ప్రకాశం(ఒంగోలు), నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్య సాయి(పుట్టపర్తి), కడప, అన్నమయ్య(రాయచోటి), చిత్తూరు, శ్రీ బాలాజీ(తిరుపతి). మరోవైపు నిన్న కేబినెట్ తీసుకున్న నిర్ణయం, ఇవాళ విడుదలైన గెజిట్‌లలో కొన్నిజిల్లాలకు సంబంధించి మార్పులుండటం గమనార్హం.




## స్వేచ్ఛగా జీవించే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించిన రోజు

### కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : దేశంలోని ప్రతి పౌరుడు కుల మత,పేద ధనిక తేడా లేకుండా స్వేచ్ఛగా జీవించే అవకాశాన్ని రాజ్యంగం కల్పించిన రోజు అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున అన్నారు. నగరంలోని పోలీస్ బేరాక్స్ గ్రౌండ్స్‌లో బుధవారం ఉదయం జరిగిన 73వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు.

**డిఆర్ డీఎ శకటానికి ప్రథమ బహుమతి**

భారత గణతంత్ర73వ వేడుకలలో భాగంగ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, పోలీసు కమిషనర్ సిన్హా తదితర అధికార యంత్రాంగం సమక్షంలో మొత్తం పద్నాలుగు శకటాలను ప్రదర్శించారు. ఆరోగ్య శాఖ, జగనన్న కలనీ., జగనన్న స్మార్ట్ టౌన్షిప్., వ్యవసాయ శాఖ రైతు భరోసా., వైఎస్సార్ క్రాంతి పథకం., ఐటీడీఏ పాడేరు., జీవీఎంసి స్వచ్ఛ సర్వేక్షన్., మత్స్య శాఖ., స్త్రీ శిశు సంక్షేమ శాఖ., అమ్మ

తరువాయి 7లో..



## విధి నిర్వహణలోఉత్తమ ప్రతిభకు..ఉత్తమ అవార్డు

### కలెక్టర్ చేతులుమీదగా అవార్డు అందుకున్న ఎపిఎం సాయిరమేష్



పరవాడ (విజయభాను న్యూస్) : రిపబ్లిక్ డే సందర్భంగా విశాఖపట్నం లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా''మల్లికార్జున చేతుల మీదగా విదినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకుగానూ వెలుగు ఎపిఎం గొర్లె సాయిరమేష్ కు ఉత్తమ ఎ పి యం అవార్డును అందజేసారు. ఈ అవార్డును అందుకునేందుకుగానూ ఎపిఎం సాయిరమేష్ అనందం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో తథితర్లు పాల్గొన్నారు.

## ఎ.ఎన్. ఎం ఝున్సీ విజయ కు ఉత్తమ అవార్డు



గాజువాక : (విజయభాను న్యూస్) : గాజువాక పి. హెచ్. సి లో ఎ. ఎన్. ఎం గా విధులు నిర్వహిస్తున్న జీవీఎంసీ 53 వ వార్డు మర్రిపాలెం ప్రాంతానికి చెందిన ఝున్సీ విజయ తన పనితీరు మెరుగైన సేవలను గుర్తించి. రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ అవార్డు వరించింది. ప్రతిఏటా రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ సేవలు అందించే అధికారులుకు ఇచ్చే ఈ అవార్డు గాజువాక పి. హెచ్. సి సిబ్బందికి రావడం చాలా సంతోషంగా ఉందని సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, నగర పోలీసు కమీషనర్ చేతులమీదుగా ఝున్సీ విజయ ఈ అవార్డు అందుకున్నారు. అలాగే ఈ సందర్భంగా ఝున్సీ విజయ మాట్లాడుతూ తోటి సిబ్బంది సహాయ సహకారాలు అందించడం తో ఈ అవార్డు వచ్చిందని వారందరికీ కృతజ్ఞతలు తెలియ చేస్తున్నట్టు ఆమె తెలిపారు.

## రక్త దానం చేయండి మరొకరి ప్రాణం నిలబెట్టండి

### - ఎంపీటీసీ బయలుపూడి దేముడు బాబు



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ లో భాగమైన ఆదిరెడ్డి పాలెం గ్రామంలో లో రిపబ్లిక్ డే సందర్భంగా ఆదిరెడ్డిపాలెం యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. సబ్బవరం ఎంపీటీసీ -2 బైలపూడి దేముడు బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం చేయండి మరొకరి ప్రాణం నిలబెట్టండి అని యువకులను కోరారు. ఈ రక్తదాన శిబిరంలో 37 యూనిట్లు బ్లడ్ ను సేకరించారు ఈ కార్యక్రమంలో, 8వ వార్డు మెంబర్ గొర్లి లక్ష్మి ,కనకం యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## ఇగ్నోలో 73 వ గణతంత్ర దినోత్సవ వేడుకల



విశాఖపట్నం : (విజయభాను న్యూస్) : ఇగ్నోప్రాంతీయ కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు రాజ్యాంగ మౌలిక స్వభావ పరిరక్షణ అందరి బాధ్యత అన్న ప్రాంతీయ సంచాలకులు ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) ప్రాంతీయ కేంద్రంలో 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు జాతీయ జెండా ఎగురవేసి ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు. రాజ్యాంగం పౌరులకు హక్కులతో పాటు ఎన్నో బాధ్యతలను కూడా ఇచ్చిందని, ప్రతి పౌరుడు ఆ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చినప్పుడే రాజ్యాంగం తద్వారా దేశ సమగ్రత పరిరక్షించబడుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఉద్యోగులు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక సూత్రాలకు అనుగుణంగా తమ తమ భాద్యతలను తమ చుట్టూ ఉన్న ప్రజల అవసరాలకు తగినట్లుగా అంకిత భావంతో నెరవేర్చినప్పుడే రాజ్యాంగ నిర్మాతలకు నివాళి అర్పించినవార మవుతామని. ఉద్యోగులందరూ క్రమశిక్షణతో పనిచేసినప్పుడే ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం నిర్దేశించిన పథకాలు సక్రమంగా చేరతాయని, దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రారు శ్రీ ఏ.ఎల్?.పి. రావు, ఇతర ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు పాల్గొని వేడుకల్ని జయప్రదం చేసారు.

## పెదనాయుడుపాలెం లో దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండలంలోని సబ్బవరం రైతు భరోసా పరిధిలోని పెదనాయుడు పాలెం గ్రామంలో బుధవారం ఉదయం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ సలహా కమిటీ డైరెక్టర్ సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రలలోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని, దీని ద్వారా మధ్యవర్తుల ప్రమేయం నిరోధించి కనీస మద్దతు ధర పొందవచ్చని రైతులకు సూచించారు. గ్రేడ్ -ఏ రకం ధాన్యం క్వింటాలకు రూ. 1960 సాధారణ రకం ధాన్యానికి 1940 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ సబ్బవరపు నాగభూషణం, మేజర్ పంచాయతీ వార్డు నెంబర్ గొర్లి శ్రీనివాస్, బోకం రామకృష్ణ , సబ్బవరపు శివ, పీఏసీఎస్ సిబ్బంది, అగ్రికల్చర్ వి ఏఏ లు, వాలంటీర్స్ ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

భీమునిపట్నం : జీ వి ఎ సి భీమిలి జోనల్ కార్యాలయం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు జోనల్ కమిషనర్ ఎస్ వెంకట రమణ , ముందుగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం జండా ఆవిష్కరణ చేసారు. అలాగే సబ్ రిజిస్టర్ కార్యాలయం లో సబ్ రిజిస్టర్ కె. రవి కుమార్, తహసీల్దార్ కార్యాలయం లో. తహసీల్దార్ వెంకట ఈశ్వర రావు , ఎం పి డి ఓ కార్యాలయం లో ఎం పి డి ఓ.వెంకట రమణ , పి హెచ్ సి సెంటర్ లలో సూపరెండెంట్ దిద్దే సిద్దార్థ కుమార్ భీమిలి విద్యుత్ కార్యాలయం లో ఏ ఇ సురేష్ కుమార్ లు జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో జోనల్ కార్యాలయం ఎ సి పి అరుణ వల్లి, శానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు రెండవ వార్డ్ వైసిపి యువ నాయుకులు శిల్లా. వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జోగుంపేట సర్పంచ్ జువ్వల లక్ష్మీకి అవమానం

గొలుగొండ : గొలుగొండ మండలం జోగుంపేట ఎంపిపి పాఠశాలలో నిర్వహించి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ జువ్వల లక్ష్మీకి తీవ్ర అవమానం కలిగింది. వేడుకలకు ఆహ్వానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వజ్జనరజ్ సర్పంచ్‌పై దురుసుగా అవమానకరంగా మాట్లాడటంతో ఆమె మనస్థాపం చెందింది. ఈ సందర్భంగా సర్పంచ్ విలేకర్లతో మాట్లాడుతూ జాతీయ జెండాను ఎగురవేసేందుకు అమర్చిన విధానం బాగాలేదని, అమర్చిన విధానం జాతీయ జెండాను అవమానం పరిచే విధంగా ఉందని సర్పంచ్ లక్ష్మి ప్రధానోపాధ్యాయులు ప్రశ్నించడంతో మీకు చెప్పాల్సిన అవసరం నాకు లేదని ఆయన దురుసుగా సమాధానం చెప్పారని ఆమె తెలిపారు.

## ఘనంగా ఎంపిడిఒ కార్యలయంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకులు

పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 73 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని పరవాడ ఎంపిడిఒ హేమసుందరరావు ఆవిష్కరించగా ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మీ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అదేవిధంగా పరవాడ జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ (బాలురు) ఉన్నత పాఠశాల, గ్రామ సచివాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులుకు,నాయకులు కు, చిన్నారులకు, ప్రజలకు ఎం.పి.పి పైల వెంకట పద్మ లక్ష్మీ 73వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి పద్మ లక్ష్మీ మాట్లాడుతూ 73 వ గణతంత్ర దినోత్సవం గురించి దేశంలో లో భిన్న మతాలు, ఎన్నో కులాలు, ఆచారాలు, సంస్కృతులు ఉన్నప్పటికీ ప్రజలంతా కలిసిమెలిసి సోదరభావంతో ఉన్నారంటే అది రాజ్యాంగం గొప్పతనమే ఉన్నారు.దాదాపు 2 శతాబ్దాలు పాటు ఆంగ్లేయులు పాలనలో ఉన్న భరతమాతకు.. సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది. దేశ స్వాతంత్రం కోసం వేలాది మంది ప్రాణత్యాగాలు చేశారన్నారు. అహింస అనే ఆయుధంతో భారతీయులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిన గాంధీ.. జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారు.అయితే, 1947 ఆగస్టు 15న స్వాతంత్ర వచ్చినా, 1950వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది అన్నారు. స్వాతంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది. అదే రిపబ్లిక్ డే గా జరుపుకుంటున్నాం అని భారత రాజ్యాంగ ఆవిష్కర్త అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి భారత జాతి ఎల్లప్పుడూ కీర్తిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఎంపిడీఒ హేమసుందరరావు, పరవాడ వైస్ ఎంపిపి బంధం



నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రపు వరలక్ష్మి సీతారామయ్య, ముత్యాలమ్మపాలెం ఎంపిటిసి ఆర్జిల్లి దేవి రవి,కన్నూరు ఎంపిటీసీ గొల్లివిల్లి శ్రీనివాసరావు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు, మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు, పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు, పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ్ బాసట కమిటీ చైర్మన్ పైల హరీష్, పరవాడ ఇఒఅర్ డిపద్మజ , పిఅర్ ఎఇ గండి రామారావు,పంచాయతీ కార్యదర్శి అచ్చుత రావు, వై.సి.పి నాయకులు పైల పైడం నాయుడు, చీపురుపల్లి శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఉగాది నుంచి 26 కొత్త జిల్లాల్లో పరిపాలన

స్థాయిలో విత్తన, ఎరువుల సేవలు అందిస్తున్నట్టు వెల్లడించారు. ఇప్పటి వరకు రూ.19,126 కోట్ల రైతు భరోసా ద్వారా ఆర్థిక సాయం అందించినట్టు గవర్నర్ పేర్కొన్నారు. అమూల్ పాల వెల్లువ ద్వారా 9,899 పాల కేంద్రాల ద్వారా పాల సేకరణ చేస్తున్నట్టు తెలిపారు. రూ.3,177 కోట్ల వ్యయంతో 4 ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం ప్రభుత్వం చేపట్టింది.

**విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యం**

'విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. విద్యను భవిష్యత్‌కు పాస్ పోర్టుగా ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటి వరకు రూ. 34,619 కోట్లు వ్యయం చేసింది. మనబడి నాడు-నేడు కింద కొత్తగా స్కూళ్లు, కాలేజీలు అభివృద్ధి చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యను తీసుకొచ్చారు. పేద విద్యార్థులకు బాసటగా జగనన్న అమ్మఒడి పథకాన్ని తీసుకొచ్చారు. జగనన్న విద్యాకానుక, విద్యాదీవెన, వసతి దీవెన,గోరుముద్ద పథకాల ద్వారా విద్యార్థులకు ఎంతో లబ్ధి చేకూరుతోంది.

**జనవరి 21 నాటికి 100 శాతం మొదటి డోస్ వ్యాక్సిన్**

ఆరోగ్య పరిరక్షణ కు గ్రామ స్థాయిలో 10,032 వైఎస్సార్ క్లినిక్‌లు, ఏర్పాటు చేసింది. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నైలలోని 138 ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ పథకాన్ని అందిస్తున్నాం. కోవిడ్ నియంత్రణలో భాగంగా ఇప్పటి వరకు 3.2 కోట్ల నిర్ధారణ పరీక్షలు చేసింది. రాష్ట్రంలోనే పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశాం. పడకలు, ఐసీయూ సౌకర్యం, ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తున్నాము. జనవరి 21 నాటికి 100 శాతం మొదటి డోస్ వ్యాక్సిన్ పూర్తి అయ్యింది. 15-18 ఏళ్ల వయసు ఉన్న వారికి 93 శాతం మేర వ్యాక్సిన్ పూర్తి చేశారు. ఆక్వా రైతులకు నాణ్యమైన సీడ్ అందిస్తున్నాం. మేనిఫెస్టోలో ఇచ్చిన 95 శాతం హామీలను నెరవేర్చాం. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది' అని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.

**ఉగాది నాటికి కొత్త జిల్లాలు**

ఉద్యోగుల సంక్షేమం మా ప్రభుత్వ ప్రాధాన్యత. 11వ పీఆర్సీలో భాగం గా 23 శాతం పీఆర్సీని ప్రభుత్వం ప్రకటించింది. ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచింది. సంక్షేమ ఫలాలు పేద ప్రజలతో పాటు ఉద్యోగులకు చెందాల్సిన అవసరం ఉంది. 13 కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ఉగాది నాటికి కొత్త జిల్లాలు ఏర్పడుతాయి. రెండు జిల్లాలు ప్రత్యేకంగా గిరిజన ప్రాంత జిల్లాలుగా ఉంటాయి. సమీకృత అభివృద్ధి కోసం, పౌర సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు కొత్త జిల్లాలు ఏర్పాటు చేసింది.

## ఘనంగా గణతంత్ర సంబరాలు

చాటి చెప్పేలా పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు. వాయుసేన విన్యాసాలు, శకటాల ప్రదర్శనతో ఆద్యంతం పరేడ్ ఆకట్టుకుంటోంది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఈ ఏడాదికి 75ఏళ్లు పూర్తికానుంది. ఈ సందర్భంగా 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే 73వ గణతంత్ర వేడుకల్లో పలు ప్రత్యేకతలు చోటుచేసుకుంటున్నాయి.

రిపబ్లిక్ డే కవాతులో మొదటిసారిగా భారత వాయుసేనకు చెందిన 75 విమానాల విన్యాసాలు జరగనున్నాయి. ఇందులో పాత విమానాలతో పాటు ఆధునిక ఫైటర్ జెట్‌లు అయిన రఫేల్, సుఖోయ్, జాగ్వార్ వంటివి ప్రదర్శించనున్నారు. దేశవ్యాప్త పోటీల నుంచి ఎంపిక చేసిన 480 బృందాలతో సాంస్కృతిక ప్రదర్శనలు జరగనున్నాయి. రక్షణ, సాంస్కృతిక మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో 600 మంది ప్రముఖ చిత్రకారులు రూపొందించిన చిత్రాల ప్రదర్శన ఉంటుంది. రాజ్‌పథ్ మార్గంలో అటూ ఇటూ అయిదేసి చొప్పు పది భారీ ఎల్‌ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. గణతంత్ర వేడుకల విశేషాలు, సాయుధ దళాలపై చిత్రీకరించిన లఘు చిత్రాలు కవాత ప్రారంభానికి ముందు ఎల్‌ఈడీ తెరలపై ప్రదర్శించారు. సాధారణంగా ప్రతి ఏటా ఉదయం 10 గంటలకు పరేడ్‌ను ప్రారంభిస్తారు. అయితే ఈసారి దిల్లీలో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అరగంట ఆలస్యంగా ప్రారంభమైంది.

**అమరవీరులకు మోదీ నివాళులు..**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమరవీరులకు నివాళులర్పించారు. ఇండియాగేట్ సమీపంలోని జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించిన మోదీ.. అక్కడ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు వందనం చేశారు. స్మారకం వద్ద ఉన్న సందర్శకుల పుస్తకంలో సంతకం చేశారు. అక్కడి నుంచి రాజ్‌పథ్ చేరుకుని గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ దంపతులు, కేంద్రమంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, పలువురు ప్రముఖులు ఈ వేడుకలకు హాజరయ్యారు.

## విరాట్‌కు వీడ్కోలు పలికిన రాష్ట్రపతి, ప్రధాని..

సందర్భంగా చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ కమెండేషన్ లభించింది. ఈ అశ్వం అసాధారణ సేవలు, సామర్థ్యం ఆధారంగా ఈ కమెండేషన్ (ప్రశంస) దక్కింది. ఇలాంటి ఒక సత్కారం పొందిన మొదటి అశ్వం ఇది మాత్రమే. హనోవేరియన్ జాతికి చెందిన ఈ గుర్రం.. 2003లో బాడీగార్డ్స్‌తో చేరింది. దీనిని ప్రెసిడెంట్స్ బాడీగార్డ్స్ "ఛార్జర్" అని కూడా పిలుస్తారు. కవాతు సమయంలో ఇది అత్యంత విశ్వసనీయంగా వ్యవహరిస్తుందని పేరు. వయసు మీద పడినప్పటికీ.. 2021లో గణతంత్ర దినోత్సవ వేడుక, బీటింగ్ ది రిట్రీట్ వేడుకలో అద్భుతంగా రాణించిందని సంబంధిత అధికారులు వెల్లడించారు. ప్రెసిడెంట్స్ బాడీగార్డ్స్ భారత సైన్యంలోని అత్యంత శ్రేష్ఠమైన రెజిమెంట్. 200 మందితో కూడిన బలమైన అశ్వికదళ యూనిట్. ఇది బ్రిటిష్ వైస్రాయ్‌ల కాలం నుంచి ఇప్పటి దేశాధినేతల వరకూ అత్యున్నత స్థాయి వీఐపీలకు సేవలు అందిస్తోంది. ప్రతి గణతంత్ర దినోత్సవం రోజున ఈ అశ్విక దళం రాష్ట్రపతిని వేదిక వద్దకు వెళ్లే క్రమంలో ఎస్కార్ట్‌గా ఉంటుంది.

## కరోనాతో జాగ్రత్త.. మహమ్మారిపై పోరాటం ఆపొద్దు

కరోనా సమయంలోనూ సాగు, తయారీ రంగంలో ప్రగతి సాధించామన్నారు. సురక్షితమైన డిజిటల్ చెల్లింపు సదుపాయాలు మెరుగయ్యాయని తెలిపారు. యువ మానవ వనరులు ఉండటం దేశానికి అనుకూలమైన అంశమని రాష్ట్రపతి అన్నారు.

## మాకవరపాలెంలో రిపబ్లిక్‌డే వేడుకలు

మాకవరపాలెం : మాకవరపాలెంలో రిపబ్లిక్‌డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మాకవరపాలెం తహశీల్దార్ కార్యాలయంలో మువ్వన్నల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాణీఅమ్మాజి మాట్లాడుతూ భారతదేశానికి బ్రిటిష్ వారి బానిస సంకెళ్ళ నుంచి 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. నిజానికి 1949 నవంబర్ 26వ తేదీనే రాజ్యాంగాన్ని ఆమోదించారన్నారు. అయితే దీనిని ఆమోదించడానికి ఒక ప్రాముఖ్యత తేదీ ఉండాలని ఆకాంక్షించి రెండు నెలలు ఆగారన్నారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశాల్లో తొలిసారిగా పూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారన్నారు. రావి నది తీరాన త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల ఉనికి చాటి చెప్పారన్నారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి 1935 బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారని, భారత రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, వైస్ ఎంపిపిలు లక్ష్మీ, రాజారావు, వైసిపి నాయకులు గొంతిన హరిబాబు, ఆర్ఐ, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన



ములగాడ : (విజయభాను న్యూస్) : 60వ వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్ ఆధ్వర్యంలో పీవీ సురేష్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవి వి .సత్యనారాయణ, నగర్ మేయర్ గొల్ల గాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ , గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని సూచించారు. అనంతరం కార్పొరేటర్ పీవీ సురేష్ హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పీవీ సురేష్ చేతుల మీదగా వారికి శాలువతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు, యువకులు, స్థానిక వైకాపా నాయకులు, కార్పొరేటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వికలాంగునికి బ్యాటరీట్రై వెహికిల్ పంపిణీ చేసిన మంత్రి అవంతీ



భీమునిపట్నం : టి.నగరప్పాలెం చెం దిన సేన అప్పలరాజు కు గణతంత్ర దినోత్సవం నాడు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు రూ. 42 వేలు విలువ చేసే బ్యాటరీ ట్రై వెహికిల్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సేన అప్పలరాజు నెల రోజుల క్రితం మంత్రికి బ్యాటరీ ట్రై వెహికల్ ఇవ్వమనీ కోరగా వెంటనే స్పందించి నట్లు చెప్పారు.

## మురళీనగర్ స్పోర్ట్స్ అసోసియేషన్ కాంప్లెక్స్‌లో
# ఘనంగా 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మురళీనగర్ స్పోర్ట్స్ అసోసియేషన్ కాంప్లెక్స్‌లో 73వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం మురళీ నగర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.కృష్ణ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేయబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులైనటువంటి భరిణికాన రామారావు, వీరితో పాటు ఆంజనేయరాజు, ప్రసాద రాజు, కోఆర్డినేటర్ ఆర్.పి.నాయుడు ఈ కార్యక్రమం లో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడమైనది. తదుపరి షటిల్ బ్యాడ్మింటన్ & టెన్నీస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం పెద్దల చేతుల మీదుగా చేయడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని మురళీనగర్ స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ కె.అప్పారావు, జాయింట్ సెక్రటరీ సిహెచ్.ఎస్.శివప్రసాద్ ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ కె.వి.ఆర్.కె.రాజు, జి.మోహన్ ప్రకాష్, ట్రెజరర్ ఇ.వి.కల్యాణ్‌కుమార్ మరియు మురళీనగర్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యవర్గం (షటిల్ బ్యాడ్మింటన్ -మెన్ విన్నర్స్ వై.శ్రీనివాసరావు (వై.ఎస్.ఆర్); హర్ష) (టెన్నీస్ - మెన్ విన్నర్స్ జి.మోహన్ ప్రకాష్, సూర్య) మాతో సహకరించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.




## చిన్న వాల్తేర్ డిస్పెన్సరీను సందర్శించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. బుధవారం ఆయన చిన్న వాల్తేర్ డిస్పెన్సరీను సందర్శించి అక్కడ జరుగుతున్న వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించారు. డిస్పెన్సరీలో ఎంత మందికి ఇప్పటివరకు వ్యాక్సినేషన్ వేశారు, ఇంకా ఎంతమందికి వేయాలి అనే విషయాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ నూరు శాతం పూర్తిచేయాలని ఆదేశించారు. హాస్పిటల్ కి వచ్చే రోగులు బహుదూరం పాటించి మాస్కు ధరించేలా చూడాలని సూచించారు. డిస్పెన్సరీ కి రోజుకి ఎంత మంది రోగులు వస్తారు, మందులు పంపిణీ విధానమును కంప్యూటర్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి శాస్త్రి, ఆస్పత్రి వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# 26 జిల్లాల విభజన చారిత్రక నిర్ణయం

- కృష్ణా జిల్లాకు ఎన్ టీ ఆర్, అరకు జిల్లాకు అల్లూరి నామకరణం
- మరోసారి గొప్ప మనసు చాటుకున్న ముఖ్యమంత్రి
- కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా. సనపల రవీంద్ర భరత్



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని గల 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజన చేసే నిర్ణయంపై వర్చువల్ విధానంలో కేంద్రం నుండి ఆమోదం పొందిన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా. సనపల రవీంద్ర భరత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాల పెరుగుదల తో పాలనా సౌలభ్యం జరుగుతుందని తద్వారా రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు చక్కని ఆలోచన అని, తక్కువ విస్తీర్ణం లో అధికార యంత్రాంగం చక్కటి పాలన అందించేందుకు వీలుగా ఉంటుంది అదేవిధంగా ప్రజలకు మరింత వసతులు కల్పించేందుకు మంచి పరిణామం అన్నారు అంతే కాకుండా ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం కృష్ణ జిల్లాకు స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు, అరకు జిల్లాకు స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు నామకరణం తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పని మడమ తిప్పని నాయకునిగా మరోసారి నిరూపించుకుని అతని గొప్పమనసు చాటుకున్నారు అని అన్నారు. అదేవిధంగా అధికారం లో ఉండగా వేరే పార్టీకి చెందిన నాయకుడి పేరు పెట్టడం రాష్ట్రంలోనే కాదు దేశంలోనే బహుశా మొదటిసారి కావొచ్చు అని సనపల రవీంద్ర భరత్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



*దిగువ రెల్లివీధి పంచాయతీ రెల్లికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ శ్రీ పోలమాంబ అమ్మవారి పరస(జాతర) మహోత్సవంను పురస్కరించుకొని బుధవారం సాయంత్రం 37వ వార్డు, రెల్లివీధిలో వున్న అమ్మవారిని రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ దర్శించుకున్నారు. ఈ సందర్బంగా సుధాకర్ ను పాలకవర్గం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు 37వ వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, ఆలయ పాలక వర్గ సభ్యులు చెన్నా రవిశంకర్, వద్దాడి నర్సింగ రావు, చెన్నా రాజా, గురుమూర్తి, చెన్నా శ్రీనివాసరావు, వద్దాడి శివప్రసాద్, చెన్నా రాంకుమార్, తుపాకుల తిరుమల రావు, తుపాకుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.*

# టి డి పీ కార్యాలయంలో 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం (విజయభాను న్యూస్ ): : ఎంతోమంది మేధావులు ఎన్నో ఏళ్లుగా కృషిచేసి దేశానికి కావలసిన రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని వారి స్ఫూర్తే నేడు మనం అనుభవి స్తున్న రాజ్యాంగ ఫలాలని భీమిలి నియోజకవర్గ టి డి పీ ఇన్ చార్జ్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అన్నారు 73వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక టి డి పీ కార్యాలయంలో కోరాడ రాజబాబు జెండా ఆవిష్కరించి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు ఈ సందర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతూ వందేళ్లకు పైగా మన దేశాన్ని ఆంగ్లేయులు పాలించి దేశ సంపదను దోచుకోవడమే కాకుండా భారతీయుల్ని బానిసలుగా చేసి హింసించారని అన్నారు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఈ దేశం నుండి ఎలా గైనా వెళ్లగొట్టి స్వాతంత్ర్య భారతాన్ని పొందాలని ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు అని అన్నారు 1950 జనవరి 26వ తేదీని ఆమోదించారని అందుకే నాటినుండి ఈరోజున దేశమంతా గణతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడలా జరుపుకుంటారని కోరాడ రాజబాబు అన్నారు రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యా నంతరం ఈ దేశానికి కావలసిన రాజ్యాంగాన్ని రూపొందించడం కోసం రాజ్యాంగ నిపుణుల కమిటీ ప్రపంచ దేశాలు ఎన్నో సందర్శించి ఆయా దేశాల్లో అమలవుతున్న రాజ్యాంగా లను పరిశీలించి మనదేశానికి దేశ పౌరులకు ఉపయోగపడేవిధంగా ఒక అపురూపమైన, స్ఫూర్తి దాయకమైన రాజ్యాంగాన్ని రచించారని అన్నారు ఈ రాజ్యాంగం డా.బి.ఆర్.అంబెడ్కర్ అధ్యక్షతన రూపొందించారు కాబట్టి అంబెడ్కర్ ను భారత రాజ్యాంగ నిర్మాతగా ఈ దేశం గుర్తిస్తుందని గంటా నూకరాజు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి, భీమిలి రూరల్ అద్యక్షులు డి.ఏ.ఎన్.రాజు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, 1,2 వార్డుల అద్యక్షులు తమ్మిన సూరిబాబు,బడికంతం నీలకంఠం, పిట్టా సురేష్, చిలకా నర్సింగరావు కశిరెడ్డి దామోదరం గొలగాని నరేంద్రకుమార్, కాసరపు నాగరాజు,మద్దిల గురు మూర్తి మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు,కాసరపు ఎల్లాజి,కొక్కిరి అప్పన్న,పిల్లా రాజేష్, వియ్యపు పోతురాజు,వాసుపల్లి వంశీ, దౌలపల్లి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం దేవస్థానం ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు



సింహాచలం: శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం లో పనిచేస్తున్న సుమారు 146 మంది ఉద్యోగులు లకు బుధవారం ఇఓ ఎంవి సూర్య కళ, ట్రస్టు బోర్డు సభ్యులు సూరి శెట్టి సూరిబాబు ఆశా కుమారి రాగాల నరసింహనాయుడు తదితరులు ఉత్తమ సేవా పురస్కారాలు అందించారు. సుదీర్ఘ కాలంగా వారు చేస్తున్న సేవలకు గుర్తింపుగా073 ఘన తంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అందించటం జరిగింది.

73 వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు సంబరంగా నిర్వహించారు.ఇఓ ఎంవి సూర్య కళ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ట్రస్టు బోర్డు సభ్యులు సిరిపురపు ఆశా కుమారి రాగల నరసింగనాయుడు, ప్రత్యేక ఆహ్వానితులు రత్నం తదితరులు , డిప్యూటీ ఇఓ అన్న పూర్ణ తదితరులు వేదికపై వున్నారు. దేవస్థానం ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస రాజు ఆలయ స్తానా చార్యులు టి పి రాజ గోపాల్, హవల్దార్ రాజ గోపాల్, అలంకారీ కరి సీతా రామా చార్యులు, వేదపాట శాల ప్రిన్సిపల్ నారాయణ మూర్తి, ఏ ఈఓ రాఘవ కుమార్ మరియు అర్చకులు, కు ఇఓ ,ట్రస్టు బోర్డు సభ్యులు ప్రశంసా పత్రాలు అందించారు.

ప్రధానంగా దేవస్థానం లో పనిచేసే అన్ని విభాగాల ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు లేబర్ అన్ని వర్గాల వారి సేవలు గుర్తించటం జరిగింది.

కింది స్థాయి ఉద్యోగులు నుంచి అధికారులు వరకూ అంతా ఆనందం వ్యక్తం చేస్తూ మునుపెన్నడూ దేవస్థానం లో ఈ స్థాయిలో సేవలకు గుర్తింపు అందించ లేదని, హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇఓ ఎంవి సూర్య కళ మాట్లాడుతూ ఐక మత్యంగా పనిచేస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందించాలని , ఆ నేపథ్యంలోనే వారి సేవలకు గుర్తింపు పురస్కారం మాత్రమే కాదని భాధ్యత పెరిగిందన్నారు.

ట్రస్టు బోర్డు సభ్యులు సూరి శెట్టి సూరిబాబు మాట్లాడుతూ దేవస్థానం లో ఈ స్థాయిలో ఘన తంత్ర దినోత్సవం చేయటం అభినందనీయం అన్నారు.

మరో ధర్మకర్త రాగల నరసింహ నాయుడు రాజ్యాంగ అమలు అవశ్యకత, అంతకు ముందర పరిణామాల పై సుస్పష్టంగా వివరించి .చరిత్ర పై అందరికీ అవగాహన కల్పించారు.

# విజయభాను సంపాదకీయం

## ఉదాసీనత పనికిరాదు

కోవిడ్-19 మహమ్మారి వచ్చి రెండేళ్లయినా ప్రపంచాన్ని ఇప్పటికీ అది వణికిస్తూనే ఉంది. కోవిడ్ థర్డ్ వేవ్ మన దేశంలో సామూహిక వ్యాప్తి దశకు చేరుకున్నట్టు ప్రభుత్వం అంగీకరించింది. సామూహిక వ్యాప్తి అంటే వైరస్ ఎవరి నుంచి వచ్చిందో గుర్తించలేని స్థితికి చేరుకోవడమన్నమాట. ఇన్సాకాగ్ (ఇండియన్ సార్స్-కోవిడ్ జినోమిక్స్ సీక్వెన్సింగ్ కన్సార్టియం) కోవిడ్ పరిస్థితిపై ఇచ్చిన వారాంతపు నివేదికలో ఈ విషయం వెల్లడించగానే ప్రభుత్వం దానికి అంగీకరించింది. డెల్టాతో పోల్చితే ఒమిక్రాన్ తీవ్రత తక్కువే అయినా దాని కన్నా వేగంగా వ్యాప్తి చెందుతుంది. ఒమిక్రాన్ సోకినవారిలో లక్షణాలు స్వల్పంగా ఉండడం, ఆసుపత్రుల్లో చేరే రోగుల సంఖ్య స్వల్పంగా ఉండడం, అంతకుముందు వచ్చిన ఆల్ఫా, డెల్టాలతో పోల్చితే ప్రాణ నష్టం కూడా కొంత తక్కువగా ఉండడంతో ప్రభుత్వం సామూహిక వ్యాప్తి దశను అంగీకరించింది. మొదటి వేవ్ ప్రారంభ దశలో అంటే 2020 ఫిబ్రవరిలో 15 కేసులు బయటపడగానే అమెరికా దానిని సామూహిక వ్యాప్తి దశకు చేరినట్లు ప్రకటించింది. భారత్ మాత్రం 2020 అక్టోబర్ లో దీనిని అంగీకరించినా, అది కూడా కొద్ది రాష్ట్రాల్లోని కొన్ని జిల్లాలకు మాత్రమే పరిమితమని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ సింగ్ సెలవిచ్చారు. మోడీ అసమర్థ నిర్వాకాన్ని కప్పిపుచ్చేయత్నమే తప్ప ఇది మరొకటి కాదు. 2021 మే నెలలో పెద్దయెత్తున విరుచుకుపడిన రెండో వేవ్‌లో కోవిడ్ కేసులు విపరీతంగా పెరిగి, ఆసుపత్రుల్లో బెడ్ల కొరత, ఆక్సిజన్ కొరత, శివ గంగ శవగంగగా మారడం వంటి భయానక పరిస్థితి నెలకొన్నప్పుడూ సామూహిక వ్యాప్తి దశకు కోవిడ్ చేరిందనే విషయాన్ని గుర్తించేందుకు ప్రభుత్వం నిరాకరించింది. కోవిడ్ మరణాల విషయంలో వాస్తవాలను ప్రభుత్వం దాచిపెడుతోందన్న విమర్శలు గుప్పుమన్నాయి. ప్రస్తుతం వ్యాక్సిన్ల వల్లకానీ, ఇప్పటికే వైరస్ బారిన పడడం వల్ల కానీ చాలా మందిలో హైబ్రిడ్ ఇమ్యూనిటీ పెరిగింది. ఒమిక్రాన్ వేరియంట్ తీవ్రత తక్కువగా ఉండడంతో కోవిడ్ విరగడ అయినట్టు భావించి, ట్రేసింగ్, టెస్టింగ్‌పై అశ్రద్ధ వహిస్తున్నది. సామూహిక వ్యాప్తి స్థాయికి వచ్చాక కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య, ఐసియు కేసులతోబాటు మరణాలు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాపితంగా రోజుకు 22 లక్షల కేసులు 50 వేల మరణాలు నమోదవుతున్నాయి. మన దేశంలో ఒక్క రోజులోనే నాలుగు లక్షల కేసులు, 489 మరణాలు చోటు చేసుకున్నాయి. గడచిన 241 రోజుల్లో ఇదే అత్యధికం. ఆసుపత్రుల్లో చేరుతున్నవారు, మృతుల్లో ఎక్కువమంది వ్యాక్సిన్ వేయించుకోనివారు, వయసు పైబడినవారు, శ్వాసకోశ సంబంధ వ్యాధులు, ఇతర వ్యాధులతో బాధపడుతున్నవారేనని నివేదికలు ఘోషిస్తున్నాయి. కోవిడ్‌ను ఎదుర్కోవడంలో వ్యాక్సిన్ అత్యంత కీలకం. దీనర్థం వ్యాక్సినే కోవిడ్‌ను పూర్తిగా నివారిస్తుందని కాదు. వ్యాక్సిన్ వేయించుకున్నవారికి కోవిడ్ వచ్చినా ప్రాణాపాయ స్థితి పెద్దగా ఉండదు. వ్యాక్సిన్‌తో బాటు శాస్త్రీయమైన పద్ధతులు అనుసరించేందుకు, ప్రజారోగ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఈ మూడు అంశాల్లోను కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది. మూడో వేవ్ ముంచుకొస్తుందని ముందుగానే హెచ్చరికలు ఉన్నా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఫలితంగా ఇప్పటికీ 50 కోట్ల మందికి టీకా అందని పరిస్థితి. వీరందరికీ టీకాలు వేయాలంటే మరో వంద కోట్లు డోసులు అవసరం. దేశ జనాభా మొత్తానికి బూస్టర్ డోసులు ఇవ్వాలంటే మరో 140 కోట్ల డోసులు కావాలి. హెల్త్ వర్కర్లల్లో 5.5 శాతం, ఫ్రంట్‌లైన్ వర్కర్లలో 6.8 శాతం, అరవై ఏళ్లు పైబడిన వారిలో 16.2 శాతం మందికి ఇప్పటికీ వ్యాక్సిన్ రెండు డోసులు అందలేదు. ఈ స్థితిలో వ్యాక్సిన్ ఉత్పత్తిని పెంచడానికి బదులు ఆ కంపెనీలకు ఇచ్చే ఆర్డరు ప్రభుత్వం తగ్గించడం అత్యంత బాధ్యతారాహిత్యం. మొదటి రెండు వేవ్‌ల అనుభవం తరువాత కూడా ప్రజారోగ్య వ్యవస్థ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ప్రభుత్వ తీరు చూస్తుంటే కోవిడ్ మహమ్మారి మామూలు జలుబు లాంటిదేనని, ఇది ముగింపు దశకు వచ్చేసిందని భావిస్తున్నట్లుగా ఉంది. ఇది చాలా ప్రమాదకరం. ఒమిక్రానే చివరి వేరియంట్ కాదు, మరిన్ని వేరియంట్లు పుట్టుకొచ్చే అవకాశాలు ఉన్నాయని డబ్ల్యుహెచ్ఓ వంటి అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నందున దీనిపై ఉదాసీనత ఎంతమాత్రం పనికిరాదు.

## మనకు మన దేశానికి సార్వభౌమాధికారం కల్పించుకోవడమే గణతంత్రం

### - 48వ వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు



కంచరపాలెం(విజయభాను న్యూస్) : 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు 48వ వార్డ్ పల్నాటి కాలనీ లో గల 1086277వ సచివాలయంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంనకు 48 వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు ముఖ్య అతిథిగా విచ్చేసారు.ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా జాతీయ జెండా ను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణతంత్రం అంటే మనకు మనమే పరిపాలించుకునేందుకు నామం అంటే బ్రిటిష్ పరిపాలన నుండి విముక్తి పొందాలని మనము రాజ్యాంగాన్ని అమలుపరిచిన 26 జనవరి రోజు ఆ రోజున మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని,1950 జనవరి 26న రాజ్యాంగం నిర్మించబడి, డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ మొట్టమొదటి రాష్ట్రపతిగా, భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది.ఆ రోజు నుంచి భారతదేశం పూర్తిగా ప్రజా ప్రభుత్వంగా రూపుదిద్దుకుంది. గణతంత్ర రాజ్యం అంటే ప్రజలే ప్రభుత్వము,ప్రభుత్వమే ప్రజలు అని అర్థం అని అన్నారు.దేశనాయకులు సెలబ్రేట్ చేసుకోవడం అనేది జరుగుతుంది అంటే దేశ నాయకులు ఎవరైనా సరే ఎవరైనా సరే చిన్నా పెద్ద తేడా కులమత బేధాలు లేకుండా జరుపుకుంటారు అని అన్నారు.నాటి ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగమే నేటి మన స్వేచ్ఛ అని గంకల అన్నారు.ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచ గ్రామ ప్రజలు, చుట్టు పక్కల 5సచివాలయల సిబ్బంది వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు నివసించే గ్రామ కంఠం అక్రమణ

అనంతగిరి విజయభాను న్యూస్ : మండలం లో నాన్ షెడ్యూల్ పంచాయతీ ల లో భూ అక్రమణల తో పాటు ప్రజలు నివసించే గ్రామ కంఠం భూ బడాబాబు లు అక్రమణచేయడం తో విజయభాను తెలుగు దిన పత్రిక కథ నం తో కదిలిన రెవిన్యూ అధికారులు వివరాలు లోకి వెలితే గుమ్మకోట పంచాయతీ చిప్పపల్లి రెవిన్యూ దబ్బల పాడు గ్రామ ప్రజలు నివసించే గ్రామ కంఠం భూమి బడాబాబులు అక్రమణ చేశారు సర్వే నెంబర్ 71/1 విస్తీర్ణం 50సెంట్లు అక్రమణ చేసి నీల గిరి తోట వేశారని గ్రామస్తులు మండల అధికారులకు తెలియపరచి గ్రామం నకు అప్పగించాలిని కోరడమైనది మండల రెవిన్యూ అధికారులు వెంటనే పత్రికల్లో వచ్చిన వార్తకు స్పందించి స్పందించి మండల సర్వే ర్ శ్రీనువాస్ వి. ఆర్. ఓ. కోటిబాబు, పంచాయతీ సర్వే ర్ లక్ష్మణ్, తలయారీలు అప్పలస్వామి, పవిత్ర వచ్చి దబ్బాల పాడు గ్రామస్తులు సమక్షంలో సర్వే నిర్వహించి పరిశీలన చేసి పత్రిక లలో వచ్చిన వార్త ని జమే నని నిర్ధారణ చేసి ఆ యొక్క సర్వే రిపోర్ట్ తహసిల్దార్ వారికి తెలియచేసి మరల తహసిల్దార్ సమక్షంలో ప్రజలు గ్రామ కంఠం అప్పగించడం జరుగుతుంద ని గ్రామ కంఠం అక్రమణ దారులుకి నోటిస్ ఇస్తాం అని గ్రామ ప్రజలు కి తెలియచేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో బడాబాబుల కబంధహస్తాలనుంచి విముక్తి కలిగించండి అని ప్రజలు కోరుకోవడం తో రెవిన్యూ యంత్రాంగం పంచాయతీ వి.ఆర్.ఓ కోటి బాబు మరియు సచివాలయం సర్వేర్ లక్ష్మణరావు స్పందించి దబ్బాల పాడు గ్రామ స్తులు తో కలిసి గ్రామ కంఠం స్థలం పరిశీలన చేసి నిర్ధారణ చేయడం జరిగింది,పూర్తిగా దబ్బల పాడు గ్రామ ప్రజలు కి మండల సర్వేర్ వచ్చి, మండల తాసిల్దార్ సమక్షంలో ప్రజలు కి అప్పగించడం జరుగుతుంది ని విలేజ్ రెవిన్యూ ఆపిసర్ కోటి బాబు తెలిపారు అనంతరం ప్రజలు మా గ్రామ నికి గ్రామ కంఠం చాలా అవసరం ని భూ బాడ బాబు ల సెరశాలలో ఉన్న మా గ్రామ కంఠం అప్పగించాలిని మరో మరు గ్రామ స్తులు గుర్తు చేశారు.

## 22 ఏ లో ఉన్న భూములు అమ్మిన కొన్న నేరమే

### వెంకటవరప్రసాద్, తహసీల్దార్, అనంతగిరి

### నాన్ షెడ్యూల్ పంచాయతీ గుమ్మకోట లో 22 ఏ లిస్ట్ ప్రజలు కి అందుబాటులోకి...



అనంతగిరి-విజయభాను న్యూస్, నాన్ షెడ్యూల్ పంచాయతీలలో భూములు 22ఏ, లిస్ట్ లో ఉన్న ప్రభుత్వ భూములు అమ్ముతున్నట్లుగా. మాదృష్టికి

వచ్చినకారణంగా ప్రభుత్వ భూములు కొనుక్కుని నష్టపోకూడదని ఉద్దేశంతో 22ఏ, లిస్ట్ ప్రజల కు అందుబాటులో ఉండే విదంగా సచివాలయం గోడ పై అంటించడం జరిగింది వివరాలు లోకి వెలితే నాన్ షెడ్యూల్ పంచాయతీ గుమ్మకోట విలేజ్ రెవిన్యూ ఆపిసర్ కోటిబాబు పంచాయతీ లో భూములు కొనుగోలు చాలా ఎక్కుజరుగు తున్నాయి కనుక బంజరు, డి పట్టా భూములు, గ్రామ కంఠం లు గెడ్డ పోరాబోకు భూములు, అన్ని రకాల భూములు వివరాలు ప్రజలు తెలుసు కొనుటకు వీలుగా ఉండే విందంగా గోడపై 22ఏ లిస్ట్ అంటించడం జరిగింది. పంచాయతీలో గల వివిధ రెవిన్యూ గ్రామాలు పరిధిలో ఉండే భూములు కొనుక్కు నే వారు పంచాయతీ లో లిస్ట్ చూసి కొని జిరాయితీ అని నిర్ధారణ అయినచో నిరభ్యంతరంగా కొనుక్కోవచ్చునని గుమ్మకోట వి.ఆర్.ఓ, కోటిబాబు, తెలిపారు.



## కవి సమయం

### 'అల్లుడా!... మజాకా'

ఎమో అనుకున్నా!
ఎమోమొ అనుకున్నా!
అల్లుడు కొడుకుతో సమానమనుకున్నా!
'అల్లుడా!... మజాకా! అని తెల్సుకున్నా!
కొత్త అల్లుడొచ్చాడని
వేడి, వేడి కుడుములు పెట్టాలని తెల్సు,
కరంటు లేక, రుబ్బు మిషన్ పోయిందని
చలిది కూడు పెడ్తే;
లేచి వెళ్లి పోయాడు.
వినాయక చవితికి పిల్పుచేస్తే;
పప్పుండలు పెట్టాను
పాలుండలు పెట్టలేదని
పల్లు కొరికి పోయాడు ...॥ఎమో॥
దసరాకు పిల్పు చేస్తే;
ఏట మాంసంతో, సిల్లి గారెలు
మర్యాద చెయ్యిలేదని,
ఫారం కోడిమాంసం పెట్టానని
అలిగి వెళ్లిపోయాడు.
దక్షత లేక, దీపావళి పిల్పు చేస్తే;
ఇంటికెళ్లి పిల్పు చెయ్యిలేదని
ఫోన్ ద్వారా పిల్పు చేస్తారా అని,
సీమ పటాస్‌కాయలు - బాంబులా
పెలి,పెలి,పెల్చి, పెల్చిపోయాడు ...॥ఎమో॥
కార్తీకములో వచ్చాడు
వన భోజనానికై పిల్పు చేస్తే;
నీచు తినని రోజులని
కాయగూరల బిరియాని చేసి పెడ్తే;
మీరు తినకపోతే తినకపోయారు
నీచులేనిదే ముద్ద దిగదు నాకని తెలియదా! అని
ఎండుటాకులు - గాలికి ఎగిరినట్లు ఎగిరాడు
పెద్ద పండుగకు పిల్పు చేస్తే;
పది సం॥రాలైయింది ఇంకేం బట్టలు పెడతాంలే అని మానిస్తే;
ఒక్కగా నొక్క అల్లుడికి
పంచలోని ముండ కూడా పిల్పు చేసి పెడతాది అన్నాడు ... ॥ఏమో॥
కూతురు పుష్పావతి అయ్యిందని చెప్పడాని కొచ్చాడు
ఎమేమి ఇస్తారని ఆరా తీశాడు
మీ మనవరాలు ఫంక్షన్ బాధ్యత మీదే అని హెచ్చరించాడు
వచ్చే, వచ్చాడుగా అల్లుడని
కోడిగుడ్ల బెసారు వండి పెడ్తే;
ఎప్పుడొచ్చినా! ...గుడ్లేనా!
మరి ఎం మాంసాలు దొరకవా అన్నాడని
తింటే తిను మానిస్తే మానే అని నోరు జారానని,
ప్లేటు కూర - పెంకులపై విసిరాడు... ॥ఏమో॥

...కవితా రచన
యల్.సిద్ధూ

## పంచాంగం

తిథి : చతుర్ధశి రా. 8.08 పునర్వసు పూర్తి
సా.వ. 5.45ల 7.32

గురువారం
27-12-2021

a **మేషం** : ప్రయాణాలలోనూ, బ్యాంక్ వ్యవహారాలలోను ఇబ్బందులను ఎదుర్కొంటారు. b **వృషభం** : దూర ప్రయాణాలు చేస్తారు. శరీర వత్తిడి, అలసటి ఎక్కువగా ఉంటుంది. దీర్ఘరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది. c **మిధునం** : ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి కలుగుతుంది. దూరపు బంధువులతో ఇష్టాగోష్టి చేస్తాడు. d **కర్కాటకం** : ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాట వేయండి. e **సింహం** : ని ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రుణాలు మంజూరు అగును. బిందువుల కొరకు విలువైన వస్తువులను కొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోద కార్యకలాపాలు సాగిస్తారు. f **కన్య** : ఆలయ సందర్శ నాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదో పవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. g **తుల** : రావాణా రంగాల లోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం. h **వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదు ర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అనుకూలత. i **ధనుస్సు** : స్థిరాస్థులు విక్రయించాలనే ఆలోచన విరమించుకోవడం మంచిది. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. j **మకరం** :అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. k **కుంభం** : దూర ప్రయాణాలకు సంబంధించి ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలంగా వాయిదాపడిన పనులు పూర్తిఅగును. పై అధికారుల మన్నలు పొందుతారు. L **మీనం** : దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయసమకారం లభిస్తుంది.

# ఆపదలో ఆదుకునే నారసింహుడు

## సంకీర్తన


నరసింహస్వామి తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించడం కోసమే ఆవిర్భవించాడు కనుక, భక్తులను ఆదుకోవడంలోను .. అనుగ్రహించడంలోను ఆయన ఎంత మాత్రం ఆలస్యం చేయడని అంతా విశ్వసిస్తుంటారు. ఆ స్వామి కొలువైన ప్రాచీనమైన క్షేత్రాల్లో ప్రకాశం జిల్లా పరిధిలో గల 'సింగరాయ కొండ' ఒకటిగా కనిపిస్తూ వుంటుంది. ఈ క్షేత్రం మహిమాన్వితమైనదని చెప్పబడే ఎన్నో సంఘటనలు ఇక్కడ కథలు .. కథలుగా వినిపిస్తూ వుంటాయి.

పూర్వం ఈ స్వామిని అర్చించే పూజారి, పసివాడైన తన బిడ్డతో సహా ఆలయానికి వెళ్లి, స్వామివారికి నైవేద్యం సమర్పించి వెనుతిరిగాడట. తన బిడ్డను ఆలయంలో మరిచిపోయి వెళ్లిన ఆయనకి, చాలా సేపటి తరువాత ఆ విషయం గుర్తుకు వచ్చింది. తన మతిమరుపుకు తిట్టుకుంటూ, పరుగు పరుగున ఆలయం దగ్గరికి చేరుకున్నాడు. పిల్లవాడు ఆకలితో ఏడుస్తూ ఉంటాడని అనుకుంటూ, ఆతృతగా తలుపులు తెరిచాడు.



ఆలయంలో ఆడుకుంటోన్న పిల్లవాడిని చూసి ఆనందంతో పొంగిపోయాడు. పిల్లవాడిని అక్కున చేర్చుకుని ''ఆకలి వేయలేదా?'' అని అడిగితే, నరసింహస్వామి మూర్తిని చూపించి ఆయన తనకి అన్నం తినిపించాడని చెప్పాడట. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా ఉన్నాడని చెప్పడానికి ఇదొక నిదర్శనమని చెబుతుంటారు. ఇక్కడి నారసింహుడు మనసున్నవాడనీ .. మహిమగలవాడనీ .. ఆపదలో ఆదుకునే బంధువని విశ్వసిస్తుంటారు.

### దశావతార పూజా ఫలితం !



శ్రీమహావిష్ణువు అనేక అవతారాలను ధరిస్తూ వచ్చాడు. వాటిలో 'దశావతారాలు' అత్యంత విశిష్టతను సంతరించుకుని కనిపిస్తూ వుంటాయి. మత్స్యావతారం ... కూర్మావతారం ... వరాహావతారం ... నృసింహావతారం ... వామనావతారం ... పరశురామావతారం ... రామావతారం ... కృష్ణావతారం ... బుద్ధావతారం ... కల్కి అవతారం .. దశావతారాలుగా చెప్పబడుతున్నాయి.

వీటిలో కల్కి అవతారాన్ని స్వామివారు ధరించనున్నట్టు పురాణాలు చెబుతున్నాయి. ఇక స్వామివారు ధరించిన ఏ అవతారాన్ని తీసుకున్నా లోక కల్యాణమే దాని వెనుక ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తూ ఉంటుంది. దుష్ట శిక్షణ ... శిష్ట రక్షణ చేయడం కోసం ... ధర్మాన్ని పరిరక్షించడం కోసం ఆయా సందర్భాల్లో శ్రీమన్నారాయణుడు ఈ అవతారాలను ధరించడం జరిగింది. అందుకు ఆ స్వామికి కృతజ్ఞతలు తెలుపుతూ ... సదా ఆయన అనుగ్రహాన్ని ఆశిస్తూ 'దశావతార వ్రతం' చేయాలని ఆధ్యాత్మిక గ్రంధ్యాలు చెబుతున్నాయి.

భాద్రపద శుద్ధ దశమినాడు పూజా మందిరాన్ని అలంకరించుకుని ...

దశావతారాల చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఉపవాస దీక్షను చేపట్టి .. అత్యంత భక్తి శ్రద్ధలతో దశావతారాలను పూజించవలసి వుంటుంది. ఈ విధంగా చేయడం వలన సమస్త పాపాలు నశించి, శ్రీమన్నారాయణుడి అనుగ్రహం కారణంగా సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది.

# గాజువాక లో ఘనంగా దినోత్సవ వేడుకలు

గాజువాక : (విజయభాను న్యూస్ ): నియోజకవర్గంలో 73వ గణతంత్ర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో కార్యాలయంలో, ప్రభుత్వ ప్రైవేటు రంగ పరిశ్రమలలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర వేడుక ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ దేశ స్వతంత్రం కోసం పాటుపడిన, త్యాగాలు అర్పించిన నాయకులను స్మరించుకుంటూ వారి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండావందనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పలు పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, న్యాయమూర్తులు, సిబ్బంది, ప్రభుత్వ ప్రైవేటు రంగ పరిశ్రమల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

87 వ వార్డులో.... వార్డులోని సిద్ధార్థ నగర్ లో మెయింటినెన్స్ కమిటీ ఆధ్వర్యంలో 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం కావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని జెండా వందనం చేశారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ వారికి నివాళులర్పించారు. గణతంత్ర దినోత్సవ ఔనత్యాన్ని తెలియజేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి హెచ్ పి వి అధికారి ప్రసాద్, నాయకులు కోమటి శ్రీనివాస్ దగ్గు దానప్ప, ప్రగడ వేణు బాబు, సత్య నారాయణ, లక్ష్మి అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

85వ వార్డ్ లో.... వార్డు కార్పొరేటర్ వరలక్ష్మి ప్రసాద్ ఆధ్వర్యంలో డొంకాడ ప్రాథమిక పాఠశాలో 73వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పతాకావిష్కరణకు ముఖ్య అతిథిగా గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి విచ్చేసి బాపూజీ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించాక పతాక ఆవిష్కరణ చేశారు. తర్వాత ఫార్మాసిటీ కాలని సచివాలయంలో వాలంటీర్లకు శాలువాతో సత్కరించి సేవా మిత్ర అవార్డులు దేవన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

66 వార్డ్ లో....

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా జనవరి 26వ తేదీన గణతంత్ర వేడుకలను మన దేశ ప్రజలందరూ జరుపుకుంటున్నామని కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ అన్నారు. జీవీఎంసీ 66వ వార్డు మండల ఎం పి పి పాఠశాలలో 73 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం వార్డు నాయకుల పర్యవేక్షణలో ఎస్ బి టి స్వచ్ఛంద సంస్థ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన





గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా 66వ వార్డు వైసీపీ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ మరో అతిథిగా రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ గౌస్ పాల్గొని జాతీయ జండా ఎగరవేసి జండా వందనం చేశారు.ఈ సంధర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ కుల, మతా, జాతి, వర్గ బేధాలు లేకుండా యావత్ భారతదేశ ప్రజలందరూ కలిసి జరుపుకునే పండుగలు జనవరి26 రిపబ్లిక్ డే , ఆగస్ట్ 15 అని అన్నారు. అనంతరం ఎస్ బిటి వాసవి క్లబ్ సంయుక్తంగా స్కూల్ విద్యార్థులకు, అంగన్వాడీ విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, పెన్సిల్ లు, ఆట వస్తువులు,చాక్లెట్స్,మిఠాయాలు పంచిపెట్టేరు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా ఇటువంటి పర్వదినం రోజున విద్యార్థులకు వారి సహాయసహకారాలు అందించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇంతటి చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం వేణుగోపాల్, షఫీ,దుబాయ్ బాషా,మహిళ నాయకురాలు షేక్ ఆశ,ఖాజా,దేముడుబాబు, శ్రీనివాసరెడ్డి,వరలక్ష్మి, ఉమాదేవి,ఫాతిమా, రాజు,అనసూయ, మేరీ,మనోజ్,ఎస్బీసీ టీం ట్రస్ట్ అల్గార్ స్వామి,వంశీ,ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తకాలు,ఆట వస్తువులు వాలంటరీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,స్కూల్ విద్యార్థులు,సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గాజువాక కోర్టు కాంప్లెక్స్ లో 73 వ రెపబ్లిక్ డే ఉత్యవం ఘనంగా జరిగింది. 13 వ అదనపు జిల్లా జడ్జి పి.కేశవాచార్యలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మీనదేవి జూనియర్ సివిల్ జడ్జి స్రిమతి ప్రేమలత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెన్నెల ఈశ్వర రావు సెక్రెటరీ ఎ వి లెనిన్, వైస్ ప్రెసిడెంట్ ఎ తులసి రమేష్ గారూ ఓ రత్న రాజు, సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది హాజరై కార్యక్రమం జయప్రదము చేశారు.

## దేశజి ఆర్థిక ప్రగతిలో హెచ్ పిసిఎల్ భాగం కావడం గర్వకారణం

### – హెచ్ పిసిఎల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



గాజువాక ( విజయభాను న్యూస్): హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖ్ రిఫైనరీలో 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం హె పిసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. రతన్ రాజ్ జెండా ఎగురవేసి, సిఎస్ఏఎఫ్ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ ఆర్థిక ప్రగతిలో హెచ్ పిసిఎల్ భాగం కావడం గర్వకారణమన్నారు. ఇంధన సామర్థ్యత సాధించడానికి,సంస్థ పురోగతికి చోదక శక్తిగా ఉద్యోగులు నిలుస్తారన్నారు. భవిష్యత్ లక్ష్యాలను సాకారం చేయడంలో సిబ్బంది అవిరళ కృషి కీలకంగా మారుతుందన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హెచ్ పిసిఎల్ విస్తరణ పనులు పురోగమనంలో సాగుతున్నాయన్నారు. రిఫైనరీ సామర్థ్యాన్ని ఏడాదికి 15 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచే దిశగా ఈ విస్తరణ పనులు ప్రణాళికాబద్ధంగా సమన్వయంతో జరుపుతున్నా మన్నారు. హెచ్ పిసిఎల్ జిఎం(హెచ్ఆర్) కె.నగేష్ మాట్లాడుతూ ఉద్యోగుల కేంద్రంగా విభిన్నజి కార్యక్రమాలను సంస్థలో నిర్వహిస్తున్న విధానం వివరించారు. కోవిడ్ విపత్తు సమయంలో ఉద్యోగులకు అత్యవసర సేవలు, కాలానుగుణంగా ఉద్యోగులకు వైద్య పరీక్షలు, హెలో హెపి, హెచ్ గురు, సర్వమత శాంతి ప్రార్థనలు, కాంట్రాక్టు ఉ ద్యోగుల సంక్షేమం తదితర అంశాలపై పనిచేస్తున్న విధానాలను వివరించారు. కార్యక్రమంలో హెచ్ పిసిఎల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని యూట్యూబ్ ఛానల్లో ప్రత్యక్ష ప్రసారం చేశారు.

## ఆర్ డి ఓ కి అవార్డు, రెవెన్యూ వర్గాల్లో ఆనందం

### రెవెన్యూ డివిజన్ లో ఉత్తమ సేవలందించినందుకు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ అధికారి రోణంకి గోవిందరావు ఉత్తమ సేవలందించినందుకు గాను జిల్లా కలెక్టర్ బుధవారం అవార్డు ప్రదానం చేశారు. నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయ పరిధిలో ఉన్న అన్ని మండలాల్లోనూ వివిధ రకాల సేవలు అందించడంలో ఆర్ డి ఓ ఆర్ గోవిందరావు చేసిన సేవలకు ప్రత్యేక గుర్తింపు లభించడంతో రెవిన్యూ డివిజన్లో అధికారులు లో ఆనందాలు వెల్లివిరిశాయి. నర్సీపట్నం లో జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన విశాఖపట్నం వెళ్లి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

## సర్టిఫికేట్ లు అందజేసిన ఎం పి పి వాసురాజు




భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ లో ఉన్న దివిస్ ఆధ్వర్యంలో అనివార్య కారణాల వల్ల పదవతరగతి మధ్యలో మానేసిన వారికి చదువుకి దూరమైన వారిని గుర్తించి వారిలో స్ఫూర్తిని నింపటం ద్వారా వారందరినీ సార్వత్రిక విద్యా పీఠం ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతికి ఇంటర్ లో చేర్పించడమే కాకుండా వారు ఉత్తీర్ణతకు ది వీ స్ వారు చూపుతున్న చొరవ అభినంద నీయమని మండల ఎం పి పి దంతులూరి వెంకట శివ సూర్యనారాయణ రాజు (వాసు రాజు) అన్నారు.ఆర్థిక సహాయం తో సార్వత్రిక విద్యా పీఠం (ఓపెన్ స్కూల్) ద్వారా ఉత్తీర్ణత సాధించిన 37 మంది కి ఎం పి పి బుదవారం సర్టిఫికేట్లు అందజేశారు. సమీప పంచాయతీ లో కనీస విద్యార్హత కలిగి ఉండేలా చూపెందుకు దివిస్ చేస్తున్న కృషికి తమ వంతు సహకారం అందజేస్తామని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో కనీస విద్యార్హత అవసరం మని అన్నారు. సమీప గ్రామాల్లో ఉన్న ప్రజలు దివిస్ ఆర్థిక సహాయాన్ని తీసుకొని తమ భవిష్యత్ ని తీర్చి దిద్దు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో చిప్పాడ సర్పంచ్ వెంపాడ రమావతి , ఎం పి టి సి చుక్కా ఈశ్వరమ్మ ,దివీస్ ప్రతినిధులు మహేంద్ర ,అశోక్ ,తేజ, శేఖర్,వైసిపి నాయికులు సూరి బాబు,నగేష్ కోటి లు పాల్గొన్నారు.

## భీమిలి వై సి పీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం




భీమునిపట్నం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా భీమిలి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కి ఎన్ సి డి క్యాండిడేట్స్ కవాతు తో సాదర స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు.పిల్లలు జాతీయ గీతాలు పాడగా మంత్రి పిల్లలకు స్వీట్ పంచిపెట్టారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మంత్రి నియోజకవర్గ ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకొని వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్పోరేటర్లు,కో ఆప్షన్ మెంబర్, వివిధ కార్పోరేషన్ చైర్మన్ డైరెక్టర్ లు, జోన్ మరియు వార్డు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ , ప్రెసిడేంట్ లు , జెడ్పిటీసీ లు, యంపిపి లు, వైస్ యంపిపి లు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, యంపిటిసి లు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వైస్ ఎంపీపీ పుట్టినరోజు

### ఆనందంలో తేలియాడుతున్న వైస్ ఎంపిపి ఇన్నం రత్నం,రమణ దంపతులు



నర్సీపట్నం : మండలం వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం జనవరి 26 రిపబ్లిక్ డే రోజున పుట్టినరోజు సందర్భంగా రోలుగుంట మండలం కొవ్వూరు వెంకటేశ్వర వృద్ధాశ్రమం లో ఉన్న 35 వృద్ధులకు కు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. అలాగే ఆ వృద్ధుల మధ్య పుట్టినరోజు వేడుకలు చేసుకున్నారు. వారితో పాటు భోజనాలు కూడా చేయడం జరిగింద న్నారు.

జనవరి 26 రోజున నేను పుట్టినరోజు చేసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నడుపుతున్న ఎర్రంశెట్టి బాబు, కొవ్వూరు సర్పంచ్ రోలు గుంట ఎంపీపీ శ్రీను చెట్టుపల్లి ఇన్నం రత్నం భర్త రమణ పాల్గొనడం జరిగింది రాజకీయాల్లోకి వచ్చి పదిమం దికి సేవచేసే అదృష్టం భగవం తుడు ఇచ్చినందుకు మాకు చాలా సంతోషంగా ఉందన్నారు.

## కొయ్యూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కొయ్యూరు : కొయ్యూరు మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా బుధవారం కొయ్యూరు పోలీస్స్టేషన్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర ముందుగా జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంప ఎస్సై లోకేష్కుమార్, సిబ్బంది, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

అలాగే డౌనూరు పంచాయితీ గ్రామ సచివాలయంలో బుధవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా డౌనూరు సర్పంచ్ పొట్టిక భవాని, ఎంపిటిసి బిడిజన అప్పారావులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ కొయ్యూరు మండల బూత్ కన్వీనర్ పొట్టిక పోతురాజు, వైసిపి నాయకులు సురేష్ పట్నాయక్, ఉప సర్పంచ్ రాజబాబు, వార్డు మెంబర్లు ప్రకాష్ హనుమంతురావు, నాగరత్నం సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్ ): ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ యువ నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ వి ఎం ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరు భాస్కర్ రావు, 31 వ వార్డు కార్పొరేటర్ బిపిన్ కుమార్ జైన్, అలాగే విశిష్ట అతిథులుగా సీనియర్ బీసీ నాయకులు ఎం జగదీశ్వర రావు ఎం తమ్మి నాయుడు, బి గంగాధర్ గారు సిహెచ్ వెంకటేశ్వరరావు గారు జహంగీర్ పాల్గొని మహాత్మా గాంధీ అంబేద్కర్ యొక్క చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది శ్రీ గాయత్రి దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల మధ్య జాతీయ పతాకావిష్కరణ చేసి ముఖ్య అతిథులు రిపబ్లిక్ డే యొక్క విశిష్టతను విద్యార్థులకు సభలో ఉన్న అందరికీ వివరించడం జరిగింది ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీవాస్తవ్ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ యువ నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ వి ఎం ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరు భాస్కర్ రావు 31 వ వార్డు కార్పొరేటర్ బిపిన్ కుమార్ జైన్ అలాగే విశిష్ట అతిథులుగా సీనియర్ బీసీ నాయకులు ఎం జగదీశ్వర రావు ఎం తమ్మి నాయుడు బి గంగాధర్ గారు సిహెచ్ వెంకటేశ్వరరావు జహంగీర్ పాల్గొని మహాత్మా గాంధీ గారు అంబేద్కర్ యొక్క చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది శ్రీ గాయత్రి దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల మధ్య జాతీయ పతాకావిష్కరణ చేసి ముఖ్య అతిథులు రిపబ్లిక్ డే యొక్క విశిష్టతను విద్యార్థులకు సభలో ఉన్న అందరికీ వివరించడం జరిగింది.

ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీవాస్తవ్ మాట్లాడుతూ మన భారత దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారని వారందరి కృషి ఫలితంగానే ఈరోజు మనం ఈ స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్న మని వారందరినీ ఇటువంటి సందర్భంలో స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు విల్లూరు భాస్కర్ రావు మాట్లాడుతూ రిపబ్లిక్ డే అంటే మనకు సంపూర్ణ స్వతంత్రం వచ్చిన రోజని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగాన్ని అమల్లోకి వచ్చిన రోజని అటువంటి మహనీయుల యొక్క అడుగుజాడల్లో ప్రతి విద్యార్థిని విద్యార్థులు నడిచి వాళ్లని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయిలో కి వెళ్లాలని కోరుకున్నాడు సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ మనం ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు జాతీయ పతాక ఆవిష్కరణ జరుపుకుంటున్నాం ఆగస్టు 15వ తేదీ మన భారతదేశానికి స్వతంత్రం వచ్చిన రోజు అలాగే జనవరి 26 వ తేదీ రిపబ్లిక్ డే భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ఈ రెండు రోజులు మన భారతీయులకు కులమతాలకు అతీతంగా పండగ రోజులు గా జరుపుకోవడం మన అందరి అదృష్టం గా భావిస్తున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట రమేష్ గారు బీ లక్ష్మి డి రాందేవ్ వై రవణమ్మ పి సత్యనారాయణ చారి కే కాత్యాయని తదితరులు పాల్గొన్నారు

# గత ఏడాది పోర్టు సరుకు రవాణా లో నూతన రికార్డ్


- పోర్ట్ ట్రస్ట్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు
- సీఐఎస్ఎఫ్ గౌరవ వందనం స్వీకరించిన పోర్ట్ చైర్మన్ రామ్మోహన్ రావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ పరిధిలో ఘనంగా ఘనంగా 73 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ కె.రామమోహనరావు జాతీయ జెండాను ఎగురావేశారు. అనంతరం సిఐఎస్ఎఫ్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామమోహనరావు గణతంత్ర దినోత్సవ సందేశాన్ని వినిపించారు గత ఏడాది పోర్టు సరుకు రవాణా లో నూతన రికార్డ్ నెలకొల్పింద నీ, ఈ ఏడాది కూడా అదే ఒరవడిని కొనసాగిస్తామని అన్నారు. గత ఏడాది పోర్ట్ ఈ ఘనతను సాధించడంలో సిబ్బంది చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగము అని చైర్మన్ అన్నారు. ప్రపంచంలోని అన్ని రాజ్యాంగము లను పరిశీలించి మనకు అనుకూలమైన రాజ్యాంగాన్ని రూపొందించారని కాలాను గుణంగా ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే విధంగా రాజ్యాంగ రూపకల్పన జరిగిందని చైర్మన్ వెల్లడించారు. అనంతరం పోర్ట్ లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు చైర్మన్ ప్రశంసా పాత్రలను అందజేశారు. కొవిడ్ నేపథ్యంలో తక్కువ మంది ఉద్యోగుల తో కార్యక్రమాన్ని నిర్వహించారు. పోర్ట్ సెక్రెటరీ వేణుగోపాల్,పోర్ట్ ఉన్నతాధికారులు, ఉద్యోగులు సీ ఐ ఎస్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. కోవిద్ నిబంధనలను పాటిస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

# మన్యంలో మెరుగైన వైద్యసేవలు

- అగ్రవర్ణ పేద మహిళల ఆర్ధిక సాధికారితే వైఎస్ఆర్ ఈబిసి లక్ష్యం
- పద్మ అవార్డుకు ఎంపికైన వారందరికీ అభినందనలు
- హిందీ సినిమా "రూదాలి" లా మారిన చంద్రబాబు పరిస్థితి
- ట్విట్టర్ లో ఎంపి(రాజ్యసభ) విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మన్యంలో తొలిసారిగా రెండు రోజుల వ్యవధిలో రెండు మేజర్ ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఏజన్సీ ప్రాంతంలో మెరుగుపడ్డ వైద్యసేవలు, సదుపాయాలకు అద్దం పడుతుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

బుధవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. పాడేరు జిల్లా ప్రభుత్వాస్పత్రిలో హెర్నియా, వెరికోస్ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి రికార్డు సృష్టించారని అన్నారు. సాధారణ జ్వరాలకు మాత్రలందించేందుకు కూడా వీల్లేని దుస్థితిలో ఉన్న ఏజెన్సీ ఆస్పత్రులు అరుదైన శస్త్రచికిత్సలు చేయగలిగేస్థాయికి ఈ రెండేళ్లలో చేరుకున్నాయని గుర్తు చేసారు. అదురైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించడం ద్వారా డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది మన్యం వాసుల మనసుగెలుచుకున్నారని, అక్కడి ప్రజలలో వైద్యసేవలపట్ల విశ్వాసాన్ని మరింతగా పెంచారని అన్నారు.

ఎన్నికల హామీ కాకపోయినా, మేనిఫెస్టోలో చెప్పనప్పటికీ ఈబీసీ అక్కచెల్లెమ్మలకు మేలు జరగాలనే ఉద్దేశంతో అగ్రవర్ణ పేద మహిళల ఆర్థిక సాధికారిత, ఆత్మగౌరవం ఇనుమడించేలా వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. అగ్రవర్ణ పేద మహిళలకు మేలుజరగాలనే ఉద్దేశంతో వైఎస్సార్ ఈబీసీ నేస్తం అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని అన్నారు. ఆర్థిక, రాజకీయ, విద్యా సాధికారతకు మద్దతు పలుకుతూ ఒక అన్నగా, తమ్ముడిగా మంచి చేయాలనే సిఎం జగన్ ఈ బాధ్యత తీసుకుంటున్నారని అన్నారు.

సమాజానికి నిస్వార్థంగా వివిద రంగాల్లో సేవలందించి ప్రతిష్టాత్మకమైన పద్మ అవార్డులకు ఎంపికైన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని. వారి విజయాలకు మరియు వైవిధ్యం ప్రదర్శించడంతో వారి కృషి, పట్టుదలకు గర్విస్తున్నామని అన్నారు. చంద్రబాబు పరిస్థితి 30 ఏళ్ళ క్రితం వచ్చిన హిందీ సినిమా 'రూదాలి' గుర్తుకు తెస్తుందని, రాజస్థాన్ ఠాకూర్ల కుటుంబాల్లో పెద్దలు చనిపోతే కూలీ తీసుకుని శోకించేవారే రూదాలీలని.చంద్ర బాబు రాజకీయంగా ఇక బలవంతుడు కాలేడని తెలిశాక పచ్చ మీడియా రూదాలీల అవతారం ఎత్తిందని అన్నారు. 'ఆర్థిక ఎమర్జెన్సీ' అంటూ బావురుమనడం దాని అవతారమేనని ఎంపీ విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పరదేశమ్మ అమ్మ వారు పరస మహోత్సవం లో పాల్గొన్న కె.కె రాజు



న్యూ కాలనీ (విజయభాను న్యూస్): విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వార్డు రైల్వే న్యూ కోలని శ్రీ శ్రీ శ్రీ పరదేశమ్మ అమ్మ వారు పరస మహోత్సవం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఈ మహోత్సవం లో 14వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు,ఆళ్ళ శ్రీనివాసరావు,గంగా మహేష్,పద్మ శేఖర్,సంతోష్,యడ్ల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుటేరును కలుషితం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి



అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : మండలం లోగల మత్స్యకార గ్రామమైన పూడిమడక గ్రామ శివారు కడపాలెం గ్రామంలో రొయ్యల చెరువులు , కంపెనీ పరిశ్రమల నుండి అనేక రకాలైన రసాయన వ్యర్ధ పదార్థాలను ఉప్పుటేరులో విడిచి పెడుతున్నందున చేపలు చనిపోతున్నాయని మత్స్యకారులు ఆరోపించారు . ఉప్పుటేరుని నమ్ముకుని సుమారుగా 10వేల కుటుంభాలు జీవనం సాగిస్తున్నాయని, ఉప్పుటేరుని కలుషితం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు గతంలో పలుమార్లు వినతిపత్రాన్ని అందించినా పట్టించుకోడం మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల అసోసియేషన్ అధ్యక్షుడు మేరుగు నూకరాజు, బాపయ్య,ఏరిపల్లి అప్పన్న, యజ్జల శ్రీనివాస రావు,సన్యాసిరావు,కాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం



యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో 73 వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు స్థానిక జి.ఎం.సి.బాలయోగి క్రీడామైదానంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి పరిపాలనాధికారి అమన్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఎస్పీ రాజశేఖర్ ఎలివేట్ లతో కలిసి మూడు రంగుల శాంతి కపోతాలు ఆకాశంలో ఎగర వేశారు అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో వెళ్లి ఆమన్ శర్మ, ఎస్ స్పి లు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు అనంతరం పరిపాలనాధికారి ప్రభుత్వ అభివృద్ధి పనులను ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా పలు అభివృద్ధి సకటాలు ,నాటికలను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి పంపిన ప్రవీణ్, సీఐ ఆరవిచలం, గూటం శివ గణేష్ ఎసైలు నందకుమార్ ,కనకారావు ,సుబ్బారాజు తదితర అధికారులు, రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వాజపేయి హయాములోనే దేశ సమగ్రాభివృద్ధి మొదలైంది



విశాఖపట్నం (విజయభాను న్యూస్): మాజీ ప్రధాని వాజపేయి హయాములోనే దేశ సమగ్రాభివృద్ధి మొదలైందని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ మాధవ్ పేర్కొన్నారు. రిపబ్లిక్ డే ఉత్సవాలలో భాగంగా నగర బిజెపి కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ దేశ విధానాలను స్వతంత్ర విధానాలుగా మార్చారు. కరోనాని తట్టుకుని నిలబడిన దేశం భారత్. టీకాల తయారీ, అందజేతలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాం భారతీయ ఆత్మ ప్రతిబింబించేలా బిజెపి పాలన సాగుతోంది. రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, విశాఖ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజాతారాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసినీ ఆనంద్ తదితరుల హాజరు.

## రెవిన్యూ ఇన్స్పెక్టర్ సనపల చైతన్య కు ఉత్తమ అవార్డు



విశాఖ సిటీ (విజయభాను న్యూస్) : మహారాణిపేట తహసీల్దార్ కార్యాలయం లో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సనపల చైతన్యకు ఉత్తమ అవార్డు లభించింది. 73వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖ లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవం ప్రతిభ పురస్కారంను జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున్,జాయింట్ కలెక్షన్,ఆర్.డి.ఓ,పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా చైతన్య అవార్డు అందుకున్నారు.వృత్తి పట్ల అంకితభావంతో పని చేసిన తీరును కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది,పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేసారు.గతంలో పలు మార్లు చైతన్య కు ఉత్తమ అవార్డు లభించింది.

## గణతంత్ర వేడుకల్లో డాక్టర్ కూటికుప్పల కు సన్మానం



విశాఖపట్నం (విజయభాను న్యూస్): 73వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు విశాఖపట్నం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున్ రావు, నగర పోలీస్ కమిషనర్ ముని కుమార్ సిన్హా ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూటికుప్పల సూర్యారావు ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కూటికుప్పల సూర్యారావు మాట్లాడుతూ భారతదేశం ఆజాదిగా అమృత మహోత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలో ప్రతి పౌరుని యందు దేశభక్తి నింపాలని దేశం కోసం త్యాగం చేసిన అమరులు సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు లు నేటి తరానికి ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.యువత దేశ సమగ్రతకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

## వివేకానంద అనాధ ఆశ్రమంలో.. అంబరాన్నంటిన.."రిపబ్లిక్ డే" సంబరాలు..

అక్కయ్యపాలెం : దేశభక్తి పై.. చిత్రలేఖనం పోటీలు.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన.. సీనియర్ సిటిజన్స్.. విశాఖ వన్టౌన్లో ఉన్న వివేకానంద అనాధ ఆశ్రమంలో.."రిపబ్లిక్ డే" సంబరాలు.. అంబరాన్నంటాయి.. అనాధ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న సీనియర్ సిటిజన్స్..జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం సమర్పించారు.. దేశభక్తులు అనే అంశంపై.. చిన్నారులకు చిత్రలేఖనం పోటీలు.. నిర్వహించారు.. చిన్నారులు ఉత్సాహంగా.. ఈ పోటీల్లో పాల్గొన్నారు.. మహాత్మాగాంధీ, నెహ్రూ, ఇతర దేశ భక్తులు చిత్రపటాలను అబ్బుర పరిచేలాగా చిత్రీకరించారు.. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు.. అనంతరం చాలా కార్యక్రమాలు చేపట్టారు. వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు.

## జాతి ఫలాలు అట్టడుగు వర్గాలకు అందాలి

34 వార్డు గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న సీతంరాజు సుధాకర్



వన్ టౌన్ (విజయభాను న్యూస్): 73 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 34 వార్డు కొబ్బరితోట లో వాడబల్జి యువజన సంగం ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు, పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఏ.పి బ్రహ్మన కార్పొరేషన్ చైర్మన్ సితం రాజు సుధాకర్ హాజరయ్యారు, ఆయన చేతులమీదుగా చిన్నారులకు పుస్తకాల పంపిణీ చేశారు, అంతరం ఆయన మాట్లాడుతూ ముందుగా వార్డు నాయకులకు, సబ్యులకు, మహిళా కార్యకర్తలకు, 73వ గణతంత్ర శుభాకాంక్షలు తెలియజేశారు, చిన్నారులకు తమ ఆశీస్సులు అందించారు. విద్యార్థులు చదువు పట్లా ఆశక్తి చూపాలని, విద్యతో పాటు క్రిందరంగం లో కూడా వారు రాణించాలని, ఆయన కోరారు,. దీనికి పిల్లల తల్లిదండ్రులు వారికి సరైనవిధంగా ప్రోత్సహించినప్పుడే పిల్లలు మంచి అభివృద్ధి చెందుతారని అన్నారు,. దీనికోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి విద్యార్థులు అభ్యున్నతికి కోసం ఎన్నో పథకాలను కూడా రూపొందించడం జరిగిందని, వాటిలో కొన్ని ఇప్పటికే అమలులో ఉన్నాయని, అన్నారు. విద్యార్థుల కు విద్యా దీవెన, పేద తలిదండ్రులకు అమ్మ ఓడి అని, ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఇప్పటికే విడుదలైన చాలామందిలో ఉన్నాయని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన 34వార్డు వాడ బలజీ ల సంగం పెద్దలకు, నాయకులకు, మహిళకు, ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో గరికిన. కొండబాబు, దాసరి.ఎల్లయ్య, వాసుపిల్లి.ఎల్లారావు, సురాడ.వైట్, ఉమ్మడి.పాలారాజు, సురాడ. చిన్నారము, వార్డు మహిళలు, చిన్నారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా జీవించే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించిన రోజు





ఒడి., జిల్లా నీటి యాజమాన్యం., పౌర సరఫరా., అటవీ శాఖల శకటాలు చోటు చేసుకున్నాయి. ఆయా శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కళ్లకు కట్టినట్లు చూపించారు. వీటిలో జిల్లా గ్రామీణ అభివృద్ధి (డీఆర్డీఏ) శకటం ప్రథమ స్థానం పొందింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖలకు చెందిన శకటాలు ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నాయి. అటవీశాఖ, వి ఎం ఆర్ డి ఎ శకటాల కు కన్సోలేషన్ బహుమతులు వచ్చాయి. ప్రదర్శనలో పాల్గొన్న ఇతర శకటాల శాఖలకూ ప్రశంస పత్రాలు అందజేశారు

**గణతంత్ర దినోత్సవంలో పరిమళించిన క్రీడా, సాంస్కృతిక సౌరభాలు**

పోలీసు బ్యారెక్సు మైదానంలో బుధవారం జరిగిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక క్రీడా సౌరభాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలూ క్రీడా విన్యాసాలు అబ్బురపరిచాయి. ఆహూతులైన జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున, పోలీసు కమిషనర్ సిన్హా., తదితర జిల్లా యంత్రాంగం సమక్షంలో వీరు ప్రదర్శించిన అంశాల్లో ప్రభుత్వ క్వీన్ మేరీ విద్యార్థుల వందేమాతరం - సుందర భారతం మధురవాడ విజయం స్కూల్ విద్యార్థుల ఏ దేశమేగినా - ఎందు కాలిడినా నృత్య ప్రదర్శనలు అలరించాయి. పెందుర్తి శాంతిపురం జెడ్పిహైస్కూల్ చిన్నారుల థింసా నృత్యం., పాలక్స్ స్కూల్ విద్యార్థులు యుద్ధ క్రీడా విన్యాస రూపకం., సెంట్ పీటర్స్ రెండు పోల్స్ పై మల్లకంబం పేరిట ప్రదర్శించినల విన్యాసాలు అబ్బురపరిచాయి. ఇదే కార్యక్రమంలో జిల్లా క్రీడ విభాగం ఆధ్వర్యంలో ని బాల బాలికలు యోగా ఏరోబిక్స్., బాక్సింగ్., కిక్ బాక్సింగ్., కరాటే., తదితర క్రీడాంశాలనూ ప్రదర్శించి మెప్పించారు. వీరందరికీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున., పోలీసు కమిషనర్ సిన్హా తదితర అధికారులు ప్రశంస పత్రాలు మెమొంటో లు అందజేసి అభినందించారు. వారితో ఫోటోలు కూడా తీయించుకున్నారు.













# ఉద్యోగుల ఉద్యమాల్ని మభ్యపెట్టేందుకే కొత్త జిల్లాల నాటకం

## - ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

## - ఉద్యోగ ఉపాధ్యాయులకు మద్దతుగా ఒక్క రోజు రిలే నిరాహార దీక్ష



పాడేరు : ప్రభుత్వం ప్రకటించిన వేతన సవరణ తో ఉద్యోగుల జీతాలు పెరిగాయని మంత్రులు అధికార పార్టీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తున్నారని వీరి దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పి కొట్టేలా ప్రజలకు వివరించాలని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగ ఉపాధ్యాయులకు మద్దతుగా పాడేరు అంబేద్కర్ కూడలి వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగుల్లో విభజన తీసుకువచ్చి పిఆర్సి సాధన ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అందుకు అన్ని మండల కేంద్రాల్లో ఉన్న మన టిడిపి నాయకులు భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా సామాజిక మధ్యమ లో జరుగుతున్న తప్పుడు ప్రచారం పై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల వద్దకు తీసుకెళ్లాన్నారు.వేతన సవరణ విషయంలో ప్రజలకు అవాస్తవాలు చెప్తున్నా వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ వారి కుట్రలను బయటపెట్టిలని అభిప్రాయపడ్డారు. పాదయాత్రలో అనేక హామీలు ఇచ్చి అందాల నెక్కిన జగన్మోహన్ రెడ్డి నేడు ఆ హామీలన్నీ విస్మరించి మాట తప్పి మడమ తిప్పేది జనాలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఆ తరహాలోనే పిఆర్సి ఐఆర్ 27 శాతం పిఆర్సి ఫిట్మెంట్ 23శాతం ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారని ఆమె తప్పు పట్టారు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చినది కూడా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కిరణ్ కుమార్ రెడ్డి అమలు చేసినదేనని,ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను మభ్యపెట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. పెండింగ్ డి ఏ లు కలిపి లెక్కలు చెప్పడం కోసం చర్య అన్నారు.కొత్త జిల్లాలు తెరపైకి తీసుకొచ్చి పీఆర్సీని తప్పుదోవ పట్టించే విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపడుతుందన్నారు. రిలే నిరాహార దీక్షకు పలువురు ఉద్యోగ నాయకులు సంఘీభావం తెలిపారు. నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్,రాష్ట్ర ఎస్ట్ సెల్ అధికార ప్రతినిధి కోట్ట గుల్లి రమేష్ నాయుడు,అరకు పార్లమీట్ అధికార ప్రతినిధి గంగపూజరి శివ కుమార్,సీనియర్ టిడిపి నాయకులు రొబ్బి రాము,డిప్పల వెంకట కుమారి, సల్లంగి సుబ్బలక్ష్మి, కుడి రంనాయుడు, గబ్బడి, కుమారి వార్తన, నీలకంఠం,చిట్టిబాబు,కిముడు కల్యాణం, వంజరి చిరంజీవి నాయుడు, గుడెపు ఉషారాణి, గబ్బడి సింహాచలం,చింతపల్లి మండల అధ్యక్షుడు కీల్లో ,పూర్ణచంద్రరావు, శ్రీధర్, కొయ్యురు, గోరిసింగి,సత్యనారాయణ, తోట ,వీర సత్యనారాయణ,పాడేరు, జి మాడుగుల, చింతపల్లి, కొయ్యురు ,జి కె వీధి, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.






# సక్రమంగా విధి నిర్వహణే నిజమైన దేశ సేవ

## -దేశభక్తి ప్రజలను సంఘటితం చేస్తోంది

## -రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఏయూలో అభివృద్ధి కార్యక్రమాలు

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

విశాఖపట్నం (విజయభాను న్యూస్): ప్రతీ వ్యక్తి తన బాధ్యతలను, విధిని సక్రమంగా నిర్వహించడమే నిజమైన దేశ భక్తి అని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఏయూ న్యాయ కళాశాల వద్దనున్న బాస్కెట్‌బాల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని వీసీ ప్రసాద రెడ్డి ఎగురవేసారు. అనంతరం మాట్లాడుతూ దేశ భక్తి ప్రజలను సంఘటితంగా ఉంచుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విశ్వవిద్యాలయంలో విభిన్న అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా యువతను విలువైన మానవ వనరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. రాజ్యాంగం ప్రజలకు హక్కులతో పాటు విధులను కల్పించిందన్నారు.రాజ్యాంగ పీఠిక మన దేశ ప్రత్యేకత, ప్రాధాన్యతలను తెలియజేస్తుందన్నారు.

కార్యక్రమంలో భాగంగా ముందుగా పరిపాలనా భవనం వద్దనున్న మహాత్మగాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, ఏయూ సెక్యూరిటీ విభాగం, క్రీడా విభాగం విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, వలంటీర్లకు జిల్లా స్థాయి అవార్డులను అందజేశారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, ఓఎస్‌డి ఆచార్య వి.క్రిష్ణమోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, డాక్టర్ క్రిష్ణమంజరి పవార్ ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, కె.శ్రీనివాస రావు, పి.రాజేంద్ర కర్మార్కర్, విజయలక్ష్మి, డీన్‌లు టి.షారోన్ రాజు, ఎన్.ఏ.డి పాల్, ఎన్.సత్యనారాయణ, కె.బసవయ్య సిఎస్ఓ మహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# గీతం లో ఘనంగా 73వ గణతంత్ర దినోత్సవం

విశాఖపట్నం (విజయభాను న్యూస్): 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం తేది: 26-01-2022 న ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని భవిష్య తరాలకు అందించాలని, ద్రేశ ప్రగతిలో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలని, నిపుణతతో అవకాశాలను అందుకోవాలని పిలుపునిచ్చారు. గీతం విశ్వవిద్యాలయం నిపుణత గల మానవ వనరులను దేశానికి అందించటానికి ప్రణాళికాయుతంగా కృషి చేస్తోందని వైస్-ఛాన్సలర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, వివిధ కళాశాలల డీన్స్ మరియు ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ రామారావు, ప్రొఫెసర్ విజయశేఖర్, ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్ర బాబు, ప్రొఫెసర్ కె.మెహన్, డాక్టర్ వై. గౌతమ్‌రావు, ప్రొఫెసర్ అనితారావు, జిమ్‌సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.జ్యోతి పద్మజ, స్టూడెంట్ లైఫ్ డైరక్టర్ ప్రొఫెసర్ జోయల్ జేవియర్, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎ. శ్రీనివాస్ , ఎన్‌సిసి అధికారులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పరిమళ వేణు, క్రీడా విభాగం డైరక్టర్ అరుణ్‌కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.








73వ గణతంత్రదినోత్సవ సందర్భంగా ఏండాడ ముస్లిం కాలనీలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు ఏం వి వి సత్యన్నారాయణ, స్మార్ట్ సిటీ చైర్మన్ జి.వెంకటేశ్వరవు (జి వి) , ద్రోణంరాజు శ్రీవత్సవ పాల్గొన్నారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మహనీయులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఈ సువిశాల భారతావనిలో సగటు భారతీయుడు స్వేచ్ఛగా.. ధైర్యంగా జీవించేందుకు మన భారత రాజ్యాంగం ఎన్నో హక్కులతో పాటు విధుల గురించి.. బాధ్యతల గురించి కూడా ప్రస్తావించి కుల, మత, ధనిక, పేద, వర్ణ విబేధాలు లేని సమాజ నిర్మాణానికి ఎన్నో అవకాశాలను కల్పించిందని అన్నారు. అంతటి మహోన్నతమైన విలువలు కలిగిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికి సరిగ్గా 73 సంవత్సరాలు అయిందని అలాంటి విశిష్టమైన.. పవిత్రమైన.. గణతంత్ర దినోత్సవాన్ని ఈ రోజు మీ అందరి సమక్షంలో జరుపు కుంటున్నం దుకు ఎంతో గర్వ పడుతున్నామని అన్నారు.

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాజ్యాంగ విలువలను నూటికి నూరు శాతం పాటిస్తూ అన్ని వర్గాల అభి వృద్ధికి సంక్షేమ పథకాలు అందిస్తూ జనరంజకమైన పాలనను అందిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

ఈ కార్యక్రమంలో వీకే పిసిపిఐఆర్ (యు డి ఏ) చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, డిప్యూటీ మేయర్ కటుమురి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీను, స్టాండింగ్ కమిటీ మెంబర్స్ వి.ప్రసాద్, శశికళ, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, సాడి పద్మ రెడ్డి, ఆళ్ళ లీలావతిశ్రీనివాస్, కంటిపాము కామేశ్వరి, రెయ్యి వెంకట రమణ, కో-ఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పేడాడ రమణకుమారి, మాజీ కార్పొరేటర్లు బులుసు జగదీష్,కె.వెంగళరావు, బాక్సర్ రాజు, మరియు ఇతర కార్పొరేషన్ డైరెక్టర్లు,వార్డ్ ఇంచార్జ్ లు, సీనియర్ నాయకులు మహిళలు, కార్యకర్తలు,అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు



అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ట్విట్టర్ వేదికగా రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ప్రాథమిక హక్కులు కల్పిస్తూ.. రక్షణగా నిలిచే రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజని అన్నారు. రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయితే... అది ప్రజలకు తీరని నష్టం చేసినట్లేనన్నారు. రాజ్యాంగ నియమాలు అపహాస్యం అవుతున్న వేళ ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉద్యమించాలని పిలుపిచ్చారు. ఆ పోరాటంలో తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ ముందు ఉంటుందని చంద్రబాబు ట్వీట్ చేశారు.

# జివిఎంసిలో భాగంగా 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం (విజయభాను న్యూస్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కమిషనర్ డాక్టర్ జి . లక్ష్మిశ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఇద్దరు డిప్యూటీ మేయర్ లతో కలిసి కమిషనర్ జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గణతంత్ర దినోత్సవ సందేశాన్ని అందించారు. మేయర్ మాట్లాడుతూ స్వాతంత్ర సాధనకు ఎంతో మంది త్యాగమూర్తుల ఫలం ఉందని తెలిపారు. అనంతరం పాఠశాలల విద్యార్థులకు జాతీయ గీతం, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, 73వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వచ్ఛ సర్వేక్షన్-2022లో భాగంగా "ఆజాద్ క అమృత్" మహోత్సవంలో భాగంగ ఈ నెల 24, 25వ తేదీలలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్వచ్ఛ సర్వేక్షన్ పై డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన పిల్లలకు బహుమతులను అందించారు. జివిఎంసిలో వివిధ విభాగాలలో పని చేయుటలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందించారు. ఈ వేడుకలలో జివిఎంసి కార్పొరేటర్లు, ఉన్నతాధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# కలెక్టర్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేసిన జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి





విశాఖపట్నం (విజయభాను న్యూస్): గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. పతాకానికి వందన సమర్పణ అనంతరం పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ శ్రీనివాస మూర్తి పరిపాలనాధికారి రామ్మోహన్ రావు, సెక్షన్ సూపర్డెంట్ లు, తాసిల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# డీపీఆర్వో కార్యాలయంలో పతాకావిష్కరణ





విశాఖపట్నం (విజయభాను న్యూస్): జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సమాచార శాఖ ఉపసంచాలకులు వి మణిరామ్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ కార్యాలయం, ఎడి కార్యాలయం, సెట్విస్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com